

# శ్రీ హనుమత్ జ్ఞానపుష్పాలు



సంపుటి - 1 **డిజిటల్ మాస పత్రిక - అక్టోబర్ 2026** సంచిక - 5

**శివశ్రీ గెంటేల వెంకటరమణ గురుదేవుల జీవన స్వీయజ్ఞాన కరదీపిక**




శ్రీ గురుధాం ధర్మక్షేత్రం

శ్రీ శివానందగురు ఎడ్యుకేషనల్ & కల్చరల్ ట్రస్ట్ - బలుసుపాడు

# శ్రీ హనుమత్ జ్ఞానపుష్పాలు

సంపుటి-1 డిజిటల్ మాసపత్రిక - అక్టోబర్ 2026 సంచిక - 5

శివశ్రీ గెంటేల వెంకటరమణ గురుదేవుల జీవన స్వీయజ్ఞాన కరదీపిక

ప్రకాశకులు : శ్రీ శివానందగురుఎడ్యుకేషనల్ & కల్చరల్ ట్రస్ట్

శ్రీగురుధామ్ ధర్మక్షేత్రం, బలుసుపాడు, జగ్గయ్యపేట (మం), ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు : శ్రీ గెంటేల ఆనంద శంకర్, శ్రీగురుధామ్ ధర్మక్షేత్రం, బలుసుపాడు


**ఓంనమో - భగవతే - శ్రీశివానందాయ**
**శ్రీహనుమ జయహనుమ శివానంద హనుమ**

## ఈ సంచికలో...


| | |
|---|---|
| నిత్యసంస్కరణ - సత్యావిష్కరణ | 3 |
| సందేహ నివారణ | 4 |
| సందేహం - సమాధానం - స్పందన | 5 |
| అమృత గుళికలు - ఆధ్యాత్మిక రత్నాలు | 6 |
| విచారణా స్రవంతి | 7 |
| దేహాత్మభావన - జీవబుద్ధి | 10 |
| అమ్మను అడిగితే ఆనందాన్ని, ఆత్మానుభవాన్ని అనుగ్రహిస్తుంది. | 12 |
| సాంప్రదాయ పందిళ్ళే సంపన్నతకు లోగిళ్లు | 17 |
| అమ్మను తెలుసుకోవడం, ఆత్మను తెలుసుకోవడం వేరు వేరు కాదు | 19 |
| మనం ప్రేమిస్తున్నామా ! భ్రమిస్తున్నామా ! | 22 |
| త్రిగుణాలు అర్థం చేసుకుంటేనే అహంకార సమర్పణ సాధ్యం | 25 |
| గుణాల సంస్కరణే నిర్గుణోపాసన! | 29 |
| ఆధ్యాత్మిక సాధనలో ధ్యానం, జ్ఞానం, మోక్షం | 32 |
| వినాయకచవితి ఉత్సవాలు.... | 36 |
| **Because of Them We Are Here : Thoughts for Mahalaya Paksha** | 40 |
| మహాలయపక్ష ఆలోచనలు.... | 42 |
| ఆత్మతో అనుబంధం అచలం! | 45 |


**కళ్లు మూస్తే దైవాన్ని స్మరించు - కళ్ళు తెరిస్తే దేశాన్ని సేవించు**


FOR PRIVATE CIRCULATION ONLY

# నిత్యసంస్కరణ - సత్యావిష్కరణ

## ఇహపరాలకు ఇదే సమ్యక్ సూచన

శ్రుతి, స్మృతి, పురాణాలు, ఇతిహాసాల సారమే మన సనాతన ధర్మం. సనాతన ధర్మానికి సజీవ ఆలయమే మన భారతదేశం. నిత్యసంస్కరణ సత్యావిష్కరణలే సనాతన ధర్మంలోని మూలసూత్రం. ఆ మూలసూత్రాన్ని పుణికిపుచ్చుకొని నిరంతరాయంగా సమాజంలో విస్తరింప చేయడమే మన శ్రీగురుధాం ధర్మక్షేత్రం ఆచరిస్తున్న ఆదర్శం. ఈ దేహాన్ని దైవానికి, దేశానికి అంకితం చేయాలన్నది సద్గురు శ్రీశివానందమూర్తి భగవానుల సందేశం. దాన్నే తమ హృదయంలో మంత్రంగా, భుజంపై ధ్వజంగా, నిరంతర యజ్ఞంగా చేపట్టి ముందుకుసాగే శివశ్రీ గెంటేల వెంకటరమణ గురుదేవులు గురు కుటుంబంతో ఆచరింపజేస్తున్న ఉపదేశం కూడా అదే. అందుకే సద్గురు దేవులు శ్రీగురుధాంని ధర్మక్షేత్రంగా సంబోధిస్తే అత్యున్నతస్థాయి పీఠాధిపతులు సైతం భారతీయ హృదయంగా గుర్తించి అభివర్ణించారు. అంతరంలో శుచి, బాహ్యంలో శుభ్రత, మనసులో పవిత్రత భౌతికంగా పరిశుభ్రతలతో సులభంగా దివ్యత్వాన్ని సాధించుకోవచ్చన్న భారతీయ ఆధ్యాత్మిక నినాదమే ఇక్కడ కూడా మారుమ్రోగుతుంది. పరమసత్యానికి సంకేతమైన పరమశాంతి, పరమానందాలను అనుభవించేందుకు ప్రతి ఒక్కరికి ఉన్న అవకాశాన్ని గుర్తు చేయడం ద్వారా నిరంతర సత్యావిష్కరణలకు శ్రీ గురుధామ్ ధర్మక్షేత్రం వేదికగా నిలుస్తుంది. ఆ సత్యావిష్కరణకు అవరోధంగా ఉన్న భాహ్యాంతర మాలిన్యాలను శుద్ధిచేసుకునే భౌతిక, మానసిక సంస్కరణలను ఈ ధర్మక్షేత్రం నిరంతరం బోధిస్తుంది. రెండురెక్కల సాయంతో సునాయాసంగా సాగే విహంగ గమనంలా సంస్కరణ సత్యావిష్కరణలతో లభించే పరిపూర్ణ జ్ఞానం మానవ జీవితాన్ని ఎలా సఫలం చేస్తుందో ఈ క్షేత్రం ప్రబోధిస్తుంది. వయో, లింగ, మేధో భేధాలు లేకుండా అందరికీ సులభ సాధ్యంగా ఉన్న దైవాన్ని అనుభవించగల జ్ఞానాన్ని ఈ క్షేత్రం అందిస్తుంది. హృదయంలో శుభేచ్ఛ, మనసులో శ్రద్ధాభక్తులతో పాటు జీవనంలో క్రమత ఉంటే దైవం ఎలా ఈ జన్మలోనే సాక్షాత్కరిస్తుందో తెలియజేసే ఈ క్షేత్రం నిజమైన సాధకులకు సద్గురువుల వరంలా నిలుస్తుంది. దైవానికి ప్రతిరూపమైన గురువు అనుగ్రహం అంటే ఏమిటో, ఆ అనుగ్రహంతో జీవితంలో ఆడుతూ పాడుతూ ఎలా అంతిమ లక్ష్యాన్ని చేరుకోవచ్చో తెలియజేసే నిలువెత్తు సజీవ శిల్పమే మన శ్రీ గురుధాం ధర్మక్షేత్రం.

# వైకుంఠ పరమపథం అధిరోహిద్దామా? వైకుంఠపాళిలో పడిపోదామా?

**ప్రశ్న : సాధనను సంపూర్ణం కానివ్వకుండా అడ్డుతగిలే ప్రమాదమేది?**

**శివశ్రీ రమణ గురుదేవులు :** మనం ఇళ్లలో ఆడుకునే వైకుంఠపాళి (Snakes and Ladders) ఆటలో ఎంతో తాత్వికమైన బోధ ఉంది. దాన్ని పరమపథ సోపానపటము, పాముపటము అని పిలుస్తారు. మనం ఏ గుణాలతో ఉంటే పరమపథానికి చేరతామో, ఏ గుణాలతో ఉంటే మళ్లీ కిందికి పతనం అవుతామో చెప్పే ఆట అది. ఆత్మనో, దైవాన్నో, స్వస్వరూపాన్నో దర్శించేందుకు ఆరంభమయ్యే సాధనలో మనకు ఎదరయ్యే అనుభవాలు, అనుభూతుల విషయంలో మన స్వీకరణ, వ్యక్తీకరణ, దృక్పథాన్ని బట్టి మనం వైకుంఠ పరమపథంవైపు వెళ్తున్నామా? లేక వైకుంఠపాళి ఆటలో కిందికి వెళ్తున్నామా? ఆధారపడి ఉంటుంది. మన చేతనాస్థాయిలో కానీ, అంతఃచేతనాస్థాయిలో గానీ పరిపూర్ణమైన అవగాహన రానంతవరకూ వైకుంఠపాళిలో పాముల బెడద తప్పదు. సాధనలో అనుభవాలు, అనుభూతులను నెమరువేసుకోవడం, పంచుకోవడం ప్రాథమిక స్థాయిలో ప్రోత్సాహం కోసం అవసరం. కానీ సత్యం అర్థమయ్యే కొద్దీ ఈ అనుభవాల మననం, వ్యక్తీకరణలు అంతిమ గమ్యానికి సోపానంగా కాక పెద్ద అవరోధంగా నిలుస్తాయి. అనుభవాలు, అనుభూతులను పరిగణలోకి తీసుకోవడం కనిష్ఠ స్థాయిలో అవసరమే కానీ దాన్నే ఇష్టంగానో, నిష్టగానో పెట్టుకుంటే మాత్రం విశ్వవ్యాప్తమైన అంతిమ సత్యం అవగాహనలోకి రాదు. అనుభవాలు, అనుభూతులు ఎప్పుడూ ఉపాధి స్థాయిలోనివే కానీ ఉనికిస్థాయిలోని కాదు. ఈ చిన్న వ్యత్యాసాన్ని మనసులో పెట్టుకోకపోతే పాములతో ఉండే వైకుంఠపాళి నుండి వైకుంఠ పరమపథానికి ఎదగలేము. అనుభవం, అనుభూతి అనేవి ఆధ్యాత్మికమైనా, లౌకికమైనా మనసుకు ఒక్కటే. అర్థం చేసుకొని వాటికి ప్రత్యేక విలువ నివ్వకపోతే అది వైకుంఠ పరమపథం అవుతుంది. అపార్థం చేసుకొని అనుభవాలకు, అనుభూతులకు విలువనిస్తే అది వైకుంఠపాళిలో పడినట్లే అవుతుంది. మనం మనసు స్థాయిలోనే ఆగిపోతే ధ్యానం, జ్ఞానం, సమాధి, తురీయం వంటివి కూడా అనుభూతులుగానే మిగిలి వైకుంఠపాళిలో పామునోట పడి మళ్లీ కిందికి చేరుకుంటాము.

## సందేహం - సమాధానం - స్పందన

**భక్తులు అడిగిన సందేహానికి శివశ్రీ రమణగురుదేవులు సమాధానంగా ఇచ్చిన వివరణ. మనందరికీ ఉపయోగకరమైన సందేశం.**

**ప్రశ్న: ఇతర అన్ని దేవతలకు నేరుగా ఉపాసనా విధానం ఉన్నది కానీ ఆంజనేయ స్వామి వారికి రామ ఉపాసన రామనామ స్మరణ రామాయణ పారాయణం కూడా ఒక ఉపాసనగా చెప్పారు. మళ్లీ ఆంజనేయ స్వామికి వేరుగా మంత్రాలు ఉపాసన విధానం ఉన్నాయి. ఇందులోని ఆంతర్యం ఏమిటి?**

**శివశ్రీ రమణ గురుదేవులు :** ఇతర అవతారాలు శత్రు సంహారానికి వచ్చాయి. ఆంజనేయ స్వామి శత్రుసంహారానికి మరియు సేవకు వచ్చారు. కాబట్టి వారిని రెండు రకాలుగా ఉపాసించవచ్చు. ఆయన నేరుగా కూడా అనుగ్రహం చేయవచ్చు. కానీ సంప్రదాయాన్ని గౌరవించడం ఆయన మనకు నేర్పే వినయం. తన ఆత్మ స్వరూపం కదా రాముడు. అదే ఆత్మ రాముడు కదా. ఆత్మే రాముడు కాబట్టి దాన్ని తెలుసుకోమని స్వామి సందేశం. అంటే రాముడిని తెలుసుకోమని కాదు మూలాన్ని చూడండి అని. మనోమూలాన్ని చూడటం ఆత్మ రాముడిని తెలుసుకోవడం... అదే వారి రామ భక్తి. అంటే ఆ స్థితి.. జ్ఞానం అట్లా వస్తుంది అని చెప్పటానికి. తర్వాత అవతార తత్వంలో భాగంగా నేరుగా కూడా ఇవ్వగల శివ స్వరూపం. స్వామి అది వినయానికి సంప్రదాయం. తాను స్వీయ సమర్థుడు అయినా అది సంప్రదాయం అట్లా గురువు లేదు... ఇంకెవడూ లేదు అనకుండా ఆయన అట్లా పరిపూర్ణమైన శరణాగతి ఎలా ఉండాలో మనకు చూపారు.

**గురువుగారికి పాదాభివందనాలు.** గురువు గారి బోధవల్ల రోజూ ఎన్నో సూక్ష్మ విషయాలు తెలుసుకుంటున్నాను. సాధన పై శ్రద్ధ కూడా ఏర్పడుతుంది. నా సందేహాన్ని పటాపంచలు చేసిన గురువు గారికి కృతజ్ఞతలు

## అమృత గుళికలు - ఆధ్యాత్మిక రత్నాలు

### శివశ్రీ గెంటేల వెంకటరమణ గురుదేవుల హనుమత్ జ్ఞాన పుష్పాలు

- జీవనంలో కలిగే బాధ వచ్చిపోతుంది!
  జ్ఞాపకంలో కలిగే బాధ నిలిచిపోతుంది!!
- ఆలోచనలు ఆగితే జీవనం లేదు
  ఆలోచనలు సాగితే ధ్యానం కుదరదు!
- అనుభూతుల ఆరాధన ఆగితే
  నిత్య సత్యానుభవమే సిద్ధిస్తుంది!!
- గతంలో కర్త ఉంటాడు! వర్తమానంలో సృష్టికర్త ఉంటాడు!!
- జీవించడానికి విషయపరిజ్ఞానం కావాలి!
  జీవిని తెలుసుకోవడానికి స్వీయ జ్ఞానం చాలు!!
- మనసు సత్యాన్ని చేరుకోలేదు!
  పవిత్రమైన మనసుకు సత్యం భిన్నం కాదు!!
- పవిత్రమైన భావంతో సాగే ప్రతి ఆలోచన సహజ ధ్యానంతో సమానం!!
- సంప్రదాయం విశ్వాసం కాదు!
  మహోన్నత లక్ష్యాన్ని సదా గుర్తు చేసే సత్యం!!
- ఆశా కోరికల ప్రభావం లేని జీవనమే ఆనందం!
  ఆనందమే జీవనముక్తికి సంకేతం!!
- ఆత్మానుభవం ఒక స్థితి కాదు!
  ప్రతి అనుభవంలో ఉండే నీ స్వస్థితి

# ఎరుకలోనే ఆనందం - ఆలోచనలకు అతీతమైన సహజ అనుభవం

**"ఆ**లోచన ఆనందాన్ని వెతుకుతుంది; ఎరుక ఆనందాన్ని తెలుసుకోవడానికి ఆధారం. మనం పొందాల్సిన అనుభవం కోసం పరుగెత్తడం కంటే, ప్రతి అనుభవాన్నీ తెలుసుకుంటున్న మన సహజ ఎరుకను గుర్తించడమే ముఖ్యం."

నిద్రలో శాంతి, ఆనందం ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ ఆ స్థితిలో ఆలోచనలు ఉండవు. నిద్ర నుంచి మేల్కొన్న వెంటనే ఆలోచనలు మొదలవుతాయి. వాటితోపాటే శాంతిని అనుభవించాలనే కోరిక కూడా పుడుతుంది. ఇక్కడ మనం గమనించాల్సిన విషయం ఏమిటంటే, అనుభవం జరుగుతున్నప్పుడు ఆలోచన ఉండదు; కానీ ఆ అనుభవం కావాలనే కోరిక మాత్రం ఆలోచనలోనే ఉంటుంది. అంటే, ఆలోచన తనకు సాధ్యం కాని అనుభవాన్ని తన ద్వారానే పొందాలని ప్రయత్నిస్తుంది.

మన స్వరూపం ఆలోచన కాదు, ఎరుక. ఆలోచనలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ వాటిని తెలుసుకునే ఎరుక నిరంతరం ఉంటుంది. ఎరుకకు అనుభవం కొత్తగా రావలసిన అవసరం లేదు. ఎందుకంటే ఎరుక ఉన్నప్పుడే ప్రతి అనుభవం తెలుస్తుంది. ఎరుకకు తనను తాను అనుభవించడానికి ఆలోచనల అవసరం లేదు. కానీ మనసు మాత్రం తాను కోరుకునే శాంతిని, ఆనందాన్ని ఆలోచనల ద్వారా పొందాలని ప్రయత్నిస్తుంది. ఇక్కడే అసలు చిక్కు మొదలవుతుంది.

నిద్రలో ఆలోచనలు లేనప్పుడు మనసుకు సంబంధించిన కోరికలు, ప్రయత్నాలు, సంఘర్షణలు ఉండవు. అందువల్ల శాంతి, విశ్రాంతి సహజంగా ఉన్నట్లు అనిపిస్తాయి. మేల్కొన్న తర్వాత ఆలోచనలు మొదలై, ఆ సహజమైన శాంతిని తిరిగి పొందాలనే ప్రయత్నం మొదలవుతుంది. అయితే శాంతిని కోరుకునే ఆలోచనే మనలో అశాంతిని సృష్టిస్తుంటే, అదే ఆలోచన ద్వారా శాంతిని ఎలా పొందగలం? ఆలోచనల రాకపోకలను గమనించే ఎరుకలో సహజంగా ఉన్న శాంతిని గుర్తించకుండా, వచ్చిపోయే ఆలోచనల్లో శాశ్వతమైన ఆనందాన్ని వెతకడమే మనిషి పడే సంఘర్షణ.

ఎరుకలో అనుభవం ఎప్పుడూ ఉంది; ఆలోచనలో మాత్రం అనుభవం గురించి ఆలోచన మాత్రమే ఉంది. మనం ఎరుకగా ఉన్నప్పుడు అనుభవం ప్రత్యక్షంగా ఉంటుంది. కానీ ఆ అనుభవాన్ని గుర్తుచేసుకోవడం, దాని గురించి ఆలోచించడం, మళ్లీ అదే అనుభవం కావాలని కోరుకోవడం వేర్వేరు విషయాలు. ఇవన్నీ మనసులో జరిగే ప్రక్రియలే. అనుభవం గురించి ఆలోచించడం అనుభవం కాదు; అనుభవాన్ని కోరుకోవడం అనుభవం కాదు. అనుభవం ప్రత్యక్షంగా ఉన్నప్పుడు దానిని పొందాలనే ఆలోచనకు అవసరం ఉండదు.

ఉదాహరణకు, మామిడిపండు రుచిని గుర్తుచేసుకోవడం ఒక ఆలోచన మాత్రమే. ఆ రుచిని మనం మనసులో ఊహించుకోవచ్చు. కానీ అది నిజంగా మామిడి పండును తిన్నప్పుడు కలిగే ప్రత్యక్ష రుచికి సమానం కాదు. గుర్తు చేసుకోవడంలో గత అనుభవపు జ్ఞాపకం ఉంటుంది; తినడంలో ప్రత్యక్ష అనుభవం ఉంటుంది. ఇదే విధంగా, శాంతి, ఆనందాల గురించి ఆలోచించడం వేరు; ఆలోచనలతో సంబంధం లేకుండా సహజంగా ఉన్న శాంతిని గుర్తించడం వేరు.

మనసు కోరుకునే అనుభవాలు చాలావరకు మనోదేహాల పరిధిలోనే ఉంటాయి. ఒక కోరిక తీరితే కొంతసేపు సంతృప్తి కలగవచ్చు. కానీ మరో కోరిక పుడుతుంది. ఒక అనుభవం ముగిసిన తర్వాత దానిని మళ్లీ పొందాలనే తపన మొదలవుతుంది. ఈ విధంగా ఆలోచనల ద్వారా కోరుకునే అనుభవాలు మనసుకు సంపూర్ణమైన, నిరంతరమైన తృప్తిని ఇవ్వలేవు. ఎందుకంటే ఆలోచనలు మారుతూ ఉంటాయి; వాటిపై ఆధారపడిన ఆనందం కూడా మారుతూ ఉంటుంది.

అయితే, మనకు ఎప్పుడూ తోడుగా ఉన్న ఎరుకను గమనిస్తే, శాంతి, ఆనందాల కోసం నిరంతరం బయట వెతకాల్సిన అవసరం లేదనే విషయం అర్థమవుతుంది. ఎరుక అనేది అనుభవాల రాకపోకలను తెలుసుకునే ఆధారం. ఆలోచనలు ఉన్నా, లేకపోయినా వాటిని తెలుసుకునే ఎరుకను మనం నిరాకరించలేం. ఆలోచనలను బలవంతంగా ఆపడంకంటే, వాటి రాకపోకలను తెలుసుకుంటున్న ఎరుకను గుర్తిం చడం ముఖ్యం. ఆలోచనలను శత్రువులుగా భావించకుండా, వాటితో మన స్వరూ పాన్ని కలిపి చూడకుండా ఉండటంలోనే అంతర్ముఖమైన స్వేచ్ఛకు అవకాశం ఉంది.

ఎరుక లేక ఏ అనుభవమూ తెలియదు. ఎరుకలోనే ప్రతి అనుభవం తెలుస్తుంది.

ఈ దృష్టిలో శాంతి, ఆనందాలు కొత్తగా సంపాదించుకోవాల్సిన వస్తువులు కావు. అవి మన స్వరూపమైన ఎరుకలో సహజంగా ఉన్నాయని ఈ ఆధ్యాత్మిక భావన సూచిస్తుంది. మనసు మాత్రం వాటిని ఆలోచనల ద్వారా సంపాదించాలని ప్రయత్నిస్తుంది. సాధ్యం కాని చోట అనుభవాన్ని వెతకడం, లేని లోటును ఊహించుకోవడం, పొందాల్సినదేదో ఉందని నిరంతరం అనుకోవడం–ఇవే అశాంతికి కారణమౌతాయి.

ఎరుకలోని అనుభవం వ్యక్తిగత మనసు, దేహం అనే పరిమితులను దాటి అనంతమైనదిగా ఉంటుందని ఈ భావన చెబుతుంది. మనం అనుభవాన్ని కేవలం వ్యక్తిగత కోరికల తీరుబాటుగా చూసినప్పుడు దాని పరిధి పరిమితమవుతుంది. కానీ సమస్త అనుభవాలకూ ఆధారమైన ఎరుకను గుర్తించినప్పుడు, మన దృష్టి వ్యక్తిగతమైన ఆకాంక్షల నుంచి విశాలమైన ఉనికి వైపు మళ్లుతుంది.

కాబట్టి మనల్ని మనం ప్రశ్నించుకోవాలి: నాకు ఎరుకలో సహజంగా ఉన్న శాంతి కావాలా? లేక ఆలోచనల్లో ఊహించుకుంటూ, కోరుకుంటూ ఉండే అనుభవం కావాలా? మన స్వరూపం ఎరుక అయినప్పుడు, ఆలోచనల్లో అనుభవాన్ని వెతుకుతూ ఎందుకు అలసిపోవాలి? వచ్చిపోయే ఆలోచనల్లో లభించని సంపూర్ణతను, ఎప్పుడూ ఉన్న ఎరుకలో గుర్తించడానికి ఎందుకు ప్రయత్నించకూడదు?

ఎరుకగా ఉండటానికి కొత్తగా ఏమీ సాధించాల్సిన అవసరం లేదు. మనలో జరుగుతున్న ప్రతి ఆలోచనను, ప్రతి కోరికను, ప్రతి అనుభూతిని తెలుసుకుంటున్న ఎరుకను గుర్తించడమే ముఖ్యం. అనుభవం కోసం ఆలోచనల వెంట పరుగెత్తడం ఆపి, ఆ ఆలోచనలను తెలుసుకుంటున్న ఎరుక వైపు దృష్టి మళ్లించినప్పుడు, శాంతి, ఆనందాల కోసం చేసే అన్వేషణకు కొత్త అర్థం లభిస్తుంది.

ఎరుక మన స్వరూపం; ఆలోచన వచ్చిపోయే ప్రక్రియ. ఎరుకలో అనుభవం ప్రత్యక్షం; ఆలోచనలో అనుభవం కోసం అన్వేషణ మాత్రమే. అనుభవాన్ని పొందాలని నిరంతరం ప్రయత్నించడం కంటే, ప్రతి అనుభవాన్నీ తెలుసుకుంటున్న ఎరుకను గుర్తించడం ముఖ్యం. ఎందుకంటే మనం వెతుకుతున్న శాంతి, ఆనందాల మూలాన్ని మనకు దూరంగా ఉన్నదానిలో కాకుండా, మనలో ఎప్పుడూ ఉన్న ఎరుకలోనే గుర్తించవచ్చు.

## దేహభావం - జీవభావం :: స్వీయ జ్ఞాన విచారణ

# దేహాత్మభావన - జీవబుద్ధి

**మ**నసులోని ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తి అనే త్రిశక్తులు ఉపాధితో వ్యక్తమవుతాయి. వాటి పరిధిలో ఏర్పడే స్పృహే దేహాత్మభావన. ఈ శక్తులన్నింటినీ కలిపి ఉన్న బుద్ధి జీవబుద్ధి. నిజానికి ఉనికికి దేహబుద్ధి, జీవబుద్ధి ఏవీ లేవు. ఉపాధితో సంబంధం ఏర్పడినప్పుడు మాత్రమే ఈ శక్తులు, అవస్థలు, వాటి స్పృహ వ్యక్తమవుతాయి. దేహానికి సంబంధించిన వాటిని ఉనికికి ఆపాదించడమే జీవబుద్ధి.

### తాదాత్మ్యత - ఆపాదన

ఇక్కడ రెండు విషయాలు జరుగుతున్నాయి. మనసు దేహంతో తాదాత్మ్యత చెందడం దేహాత్మబుద్ధి; దేహానికి సంబంధించిన లక్షణాలను మూల ఉనికికి ఆపాదించడం జీవబుద్ధి. జాగ్రత్, స్వప్న, సుషుప్తి అనేవి మనస్సుకు సంబంధించిన మూడు అవస్థలు. వాటితో తాదాత్మ్యత చెందడం దేహాత్మబుద్ధి; వాటిని ఉనికికి ఆపాదించడం జీవబుద్ధి. ఒకటి తప్పు తాదాత్మ్యత, మరొకటి తప్పు ఆపాదన.

విద్యుత్తు ఫ్యాన్‌తో సంబంధం ఏర్పడినప్పుడు ఫ్యాన్ తిరుగుతుంది. కానీ విద్యుత్తు ఫ్యాన్‌లా తిరగదు. అలాగే దేహం చేసే పనులను ఆత్మకు ఆపాదిస్తున్నాం. సంబంధం వేరు, స్వరూపం వేరు.

### దుఃఖానికి మూలం

దేహానికి జబ్బు వస్తే "నాకు జబ్బు వచ్చింది", "నేను చచ్చిపోతున్నాను" అంటాం. దేహానికి చెందిన అనుభవాన్ని మనకు ఆపాదించడమే దీనికి కారణం. ఆత్మ యొక్క స్వచ్ఛత ఏమీ పోదు; పోయిందని భావించడమే అపార్థం.

ఈ తాదాత్మ్యత, ఆపాదనలే భయం, దుఃఖానికి మూలం. వాటి స్వభావాన్ని తెలుసుకోవడమే గురువు చేసే సహాయం, అనుగ్రహం.

### అవగాహనతోనే విముక్తి

దేహాత్మబుద్ధి అవగాహనతోనే తొలుగుతుంది. అవగాహనే జ్ఞానం. దేహభావనను కొంతవరకు దాటవచ్చు; కానీ చివరి వరకు నిలిచేది జీవబుద్ధి. జీవబుద్ధి తొలగడమే చివరి మెట్టు– సాయుజ్యం. జీవభావం తొలగిన తర్వాత ప్రత్యేకమైన "నేను" అనే

భావం ఉండదు. నది సముద్రంలో కలిసిన తర్వాత "నది" అనే ప్రత్యేక పేరు లేనట్లే. పరమాత్మభావం కూడా చివరికి ఉండదు; రెండు ఉన్నప్పుడే "జీవుడు–పరమాత్మ" అనే భేదం ఉంటుంది.

## జ్ఞానికి దేహభావం

జీవబుద్ధి తొలగిన జ్ఞానికి దేహం, దేహభావన నామమాత్రంగా ఉంటాయి. అవి ప్రారబ్ధం ప్రకారం కొనసాగుతాయి. తాదాత్మ్యత కనిపించినా, అది నిజమైన స్వరూపం కాదనే అవగాహన ఉంటుంది. అందువల్ల అది బంధంగా మారదు.

## శరణాగతి – భక్తి – నిర్గుణోపాసన

ఈ మొత్తం ప్రక్రియను తెలుసుకోవడమే శరణాగతి. అదే భక్తి, అదే నిర్గుణోపాసన. నిర్గుణోపాసన అంటే రూపనామాలు లేని దైవానికి కొత్తగా రూపాన్ని వెతకడం కాదు. రూపనామాలు లేనిదానికి రూపనామాలను ఆపాదించాలనే భావన మనలో ఎందుకు వచ్చింది? అనే విచారణ చేయడం. అందుకే జ్ఞానం అంటే కొత్తదాన్ని సంపాదించడం కాదు; అజ్ఞానాన్ని తొలగించడం.

## అపార్థం నుంచి అనర్థం

"నేతి బీరకాయలో నెయ్యి తీస్తాను" అనుకోవడం లాంటిదే రూపరహితానికి రూపాన్ని వెతకడం. నెయ్యి తీయగలమా లేదా అన్నది కాదు ప్రశ్న; అసలు అందులో నెయ్యి ఉందని ఎందుకు అనిపించింది అనేదే ప్రశ్న. అలాగే "అందని ద్రాక్ష పుల్లన" అంటే ద్రాక్ష అందలేదని అది పుల్లగా మారదు. దాని తీపి మనకు అందకపోవడం వల్ల పుల్లగా అనిపిస్తుంది. సత్యం అవగాహనకు అందనప్పుడు అపార్థం దానిపై ఒక రూపాన్ని ఆపాదిస్తుంది.

## జ్ఞాన విచారణ యొక్క సారం

ఎరుక – మనసు – తాదాత్మ్యత – దేహాత్మభావన – ఆపాదన – జీవబుద్ధి – భయం, దుఃఖం, జననమరణ భావన. ఈ క్రమాన్ని గుర్తించి, తాదాత్మ్యతగాను, ఆపాదనను తెలుసుకోవడమే జ్ఞాన విచారణ.

అపార్థం తొలగితే అనర్థం తొలగుతుంది. దేహాత్మబుద్ధి, జీవబుద్ధి రెండింటి స్వభావాన్ని తెలుసుకొని, అవి తన నిజస్వరూపం కావని స్పష్టంగా నిలబడటమే శరణాగతి, భక్తి, నిర్గుణోపాసన మరియు దుఃఖనాశనం.




(శ్రీ శరన్నవరాత్రుల శుభసమయంలో
పూజ్యశ్రీ రమణ గురువుగారు అందించిన అమృత సందేశం)

ప్రస్తుత ప్రపంచంలో సమయాలు ఎల్లప్పుడూ ఒకేలా ఉండవు; కాలంలో హెచ్చు తగ్గులు, కష్టాలు, సవాళ్లు సహజంగా ఎదురవుతుంటాయి. సమాజంలో 'కాలం బాగోలేదు' అనే మాట తరచుగా వినిపిస్తుంటుంది. ప్రకృతి కోపించడం, కరువు కాటకాలు రావడం, వాతావరణం లేదా పరిస్థితులు కఠినంగా మారడం వంటి భయాలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తుంటాయి. రాబోయే రోజుల్లో లేదా కఠిన సమయాల్లో చిన్నపిల్లలు, వృద్ధులు మరియు సామాన్య ప్రజలు ఈ బాధలను ఎలా తట్టుకుంటారో అనే దిగులు అందరిలోనూ ఉంటుంది. ఆహార కొరత, పేదరికం, అనారోగ్యాలు మరియు విపత్తుల నుండి మనల్ని కాపాడుకోవడానికి దైవశక్తిని ఆశ్రయించడమే ఏకైక మార్గం.

అమ్మవారిని మనం కొద్దిగా పూజించినా, ఆమె నామస్మరణ మన చుట్టూ ఒక అభేద్యమైన దుర్గంలా నిలిచి కాపాడుతుంది. 'దుర్గా' అనగా మన కష్టాలను చూసి, మనల్ని సమస్త ఆపదల నుండి రక్షించి కాపాడే జగన్మాత. అందుకే ఈ నవరాత్రుల కాలంలో ప్రతీ ఒక్కరూ "ఓం దుం దుర్గాయై నమ:" లేదా "ఓం దుర్గాయై నమ:" అనే పవిత్ర మంత్రాన్ని రోజుకు కనీసం పదకొండు సార్లు జపించి, దేవి ఆశీర్వా దాలను పొందాలని గురువుగారు సూచించారు. నామాన్ని జపించడం కష్టమనిపించే వారు అత్యంత సులభంగా "ఓం శ్రీ మాత్రే నమః" అని స్మరించినా సరిపోతుంది.

స్వదేశంలో ఉన్నవారే కాక, సుదూర ప్రాంతాలలో మరియు విదేశాలలో నివసిస్తున్న మన సోదర సోదరీమణులందరికీ భద్రత మరియు రక్షణ అత్యవసరం. శంకర భగవానుడు అందించిన ఈ అమ్మవారి సత్యాన్ని, ఆమె నామస్మరణను ఆశ్రయించడం ద్వారా మనలో జ్ఞాన చైతన్యం మేల్కొంటుంది. భగవంతుని దర్శించి, సత్యాన్ని అవగాహన చేసుకునే పరమార్థం లభిస్తుంది.

అయితే, ఈ ప్రపంచంలో జీవిస్తున్నంత కాలం లౌకిక ఆకర్షణలు మనల్ని ఆకట్టుకుంటూనే ఉంటాయి. మనం లౌకిక జీవితాన్ని అనుభవిస్తూనే ఆధ్యాత్మికతను అన్వేషించి పరమాత్మతో ఏకం కావాలని కోరుకుంటాము. ఇక్కడ జగన్మాత చేసే గొప్ప కార్యం ఏమిటంటే, మన దృష్టిని బాహ్యమైన లౌకిక ఆకర్షణల నుండి పరమాత్మ వైపు మళ్ళించి, సత్యాన్ని గ్రహించడానికి కావలసిన లోతైన అంతర్దృష్టిని ప్రసాదిస్తుంది. దేవిని స్మరించడం వల్ల మనకు పరిపూర్ణ జ్ఞానం సిద్ధిస్తుంది. ఇది చాలా సులభమైన మార్గం; దీనినే 'ఆత్మ విచారం' లేదా విచార మార్గం అంటారు. విచారం అంటే "నేను ఎవరో" తెలుసుకోవడం, సమస్తం యొక్క యథార్థాన్ని సంపూర్ణంగా గ్రహించడం. ఇది ఏదో అసంబద్ధమైనది లేదా తేలికపాటి విషయం కాదు. కేవలం గణితం లేదా ఆంగ్లం వంటి ప్రాపంచిక చదువులు నేర్చుకుంటే జీవితం సరిపోదు; జీవితాన్ని పరిపూర్ణంగా జీవించడం తెలుసుకోవాలి.

సమాజంలో కనిపించే అన్ని రకాల పేదరికానికీ, మానసిక శ్రమకూ అనంతమైన నివారణలు ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నాయి. మన దృష్టిని బాహ్య ప్రపంచం నుండి అంతర్ముఖం చేసే నామాన్ని జపించడం ద్వారా ఉపశమన మంత్రాన్ని కనుగొనడమే విచారమార్గం. శ్రీ రామకృష్ణ పరమహంస, కంచి పరమాచార్య, మరియు శ్రీ శివానంద భగవాన్ వంటి అనేకమంది దివ్య పురుషులు, జ్ఞానులు స్వయంగా అనుభవించి మనకు బోధించినదే ఈ విచార భక్తి మార్గం. శివానంద గురుదేవులు ప్రగాఢ నిబద్ధతతో ప్రత్యేకమైన తపస్సు ఆచరించి దీని ప్రాముఖ్యతను లోకానికి చాటారు. జ్ఞానము అంటే మన ఉనికికి గల అసలైన ఆధారమును తెలుసుకోవడమే. ఆ మహనీయులందరూ ఆచరించిన విచారణలో రెండు ప్రధాన పద్ధతులు ఉన్నాయి. మొదటిది, మనస్సులోని అన్ని రకాల లౌకిక ఆలోచనలను పూర్తిగా తొలగించి పరమాత్మను దర్శించడం. రెండవది, ఆలోచనలన్నిటినీ వదిలిపెట్టి, సంపూర్ణంగా అమ్మవారిపై దృష్టి కేంద్రీకరించి, ఏ ఆలోచనలు మనకు శాంతిని కలిగిస్తాయో,

ఏవి పరమ జ్ఞానానికి దారితీస్తాయో గ్రహించడం. మన మానవ స్వభావంలో సంతోషం వచ్చినా, బాధ వచ్చినా "అమ్మా" అని పిలవడం సహజం. చివరికి సృష్టిలోని జంతువులు కూడా ఏదైనా ఆపద వస్తే "అమ్మా" అని అరుస్తాయి. ఈ సమస్త సృష్టికి మూలం ఆ తల్లి రూపమే. అందువల్ల అమ్మవారిని ఆశ్రయించి చేసే విచారణ సాక్షాత్తు అమ్మ స్వరూపమే అవుతుంది. ఒక చిన్న బిడ్డ ఏడ్చిన క్షణంలోనే, ఆ బిడ్డకు పాలు కావాలో, అన్నం పెట్టాలో, స్నానం చేయించాలో లేక మందు ఇవ్వాలో తల్లికి క్షణంలో అర్థమవుతుంది. ఆ తల్లికి తన బిడ్డ అవసరం ఎలా తెలుస్తుందో, మనం గుండె లోతుల నుండి "అమ్మా" అని పిలిచి దుర్గమ్మను చేరుకున్నప్పుడు ఆమె మనల్ని అంతగా ఆదుకుం టుంది. మన హృదయంలో అమ్మను పిలవాలనే ఆ తపనే నిజమైన జ్ఞానాకాంక్ష మరియు విచారణ. ఎటువంటి స్వార్థ ప్రమేయం లేకుండా, కర్తృత్వ భావన లేకుండా, అనవసరమైన పోరాటాలు మరియు వ్యయప్రయాసలు లేకుండా, మనస్సుతో ఆత్మవిచారం చేయడం ప్రతీ ఒక్కరికీ సాధ్యమే.

భగవాన్ శ్రీ రమణ మహర్షి కూడా తన వద్దకు వచ్చే సాధకులకు ఈ విచార మార్గాన్నే ఉపదేశించారు. ఆయన "ఓ పరమేశ్వరా, నీవు చూసిన ఆ పరమ సత్యాన్ని దయచేసి నాకు ప్రసాదించు" అని ప్రార్థించేవారని, ఆ స్థితిలో గంటల తరబడి ఏకధాటిగా ఉండిపోయేవారని చెబుతారు. సరియైన రీతిలో అర్థించడం ఎలాగో తెలుసుకోవడమే విచారణ. నిద్రపోతున్న బిడ్డ తల్లి ఒడిలో చిన్నగా కదిలినా, తల్లి వెంటనే కళ్ళు తెరిచి బిడ్డను ఎంత కరుణతో చూస్తుందో, జగన్మాత కరుణ కూడా మనపై అటువంటిదే. అందువల్ల ప్రతి ఒక్కరూ అమ్మను ఎల్లప్పుడూ స్మరించుకోవాలి. విజయవాడ కనకదుర్గమ్మను లేదా ఏదైనా పవిత్ర స్థలాన్ని తలచుకుంటూ "ఓం దుం దుర్గాయై నమః" అని జపించాలి. ఒకవేళ మనం ప్రయాణాలు చేసి క్షేత్రాలకు వెళ్ళలేని స్థితిలో ఉన్నా, ఉన్నచోటే మంచంపై కూర్చుని అమ్మవారి చిత్రపటాన్ని తెచ్చుకుని భక్తితో దర్శిస్తే చాలు.

భారతదేశమంతటా ఆధ్యాత్మికత వ్యాపించి ఉంది, ఎందుకంటే ఈ పుణ్యభూమి స్వయంగా అమ్మవారి రూపమే. మనం ఈ దేశంలో ఎక్కడ చూసినా, ఏ రూపాన్ని చూసినా అది జగన్మాత స్వరూపంగానే భావించాలి. ఉదాహరణకు ఒక గడియారాన్ని తీసుకుంటే, అందులో నిరంతరం తిరిగే సెకన్ల ముల్లు, నిమిషాల ముల్లుకు

ఆధారమవుతుంది, నిమిషాల ముల్లు, గంటల ముల్లుకు ఆధారమవుతుంది. అలాగే ఈ సృష్టిలో ప్రతి వస్తువుకూ ఒక అస్తిత్వం ఉంటుంది. అస్తిత్వం గురించి తెలిసినప్పుడు దాని రూపం, దాని అంతరార్థం పరిపూర్ణంగా బోధపడతాయి. ప్రతిదీ ఈ సృష్టి యొక్క మూల కథలో ఒక అంతర్భాగమే. తెలుసుకోవడం అనేది సాక్షాత్కారం మరియు చైతన్యానికి సంబంధించిన ప్రాథమిక విషయం; దీనినే జ్ఞానము అంటారు.

మన మనస్సు స్వచ్ఛమైనప్పుడు, మన ఉనికి యొక్క స్వభావాన్ని, శరీర అనుభవాన్ని మనం స్పష్టంగా తెలుసుకోగలుగుతాము. మానవ అనుభవం స్థూల, సూక్ష్మ, కారణ రూపాల్లో ఉంటుంది. స్థూల అనుభవం అంటే భౌతికమైన వస్తువులతో కూడిన ప్రత్యక్ష అనుభవం. సూక్ష్మ అనుభవం అంటే భౌతికమైన వస్తువులు అవసరం లేకుండా కేవలం మనస్సు ద్వారా పొందే గ్రహణశక్తి. కారణ స్థితి అంటే అక్కడ గ్రహించడానికి వస్తువు గానీ, అనుభవించే వ్యక్తి గానీ ఉండరు; కేవలం పరిపూర్ణ సారం మాత్రమే ఉంటుంది. అందువల్ల సాధకులు జాగ్రత్తగా ఉంటూ, ఈ కఠిన సమయాల్లో సన్మార్గంలో నడుస్తూ, పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకురావడానికి ఆధ్యాత్మిక సాధన చేయాలి. నిరంతరం నామస్మరణ చేస్తూ, ఒక సద్గురువును ఆశ్రయించాలి.

పరమశివుడిని ప్రార్థిస్తే ఆయన మంచి గురువును అనుగ్రహిస్తారని అమ్మవారు చెప్పారు. శివుడు ప్రసాదించిన గురువే నిజమైన సద్గురువు. అటువంటి గురువు దర్శనం లభించిన తర్వాత, మనకు పరమశివుని రూపాన్ని, సత్యాన్ని చూపించమని ఆయనను అభ్యర్థించాలి. శివుడిని చూపించగలిగే గురువే నిజమైన సద్గురువు అవుతారు. ఈ విచార మార్గంలో నేను ఎవరో తెలుసుకోవడం అంటే, నన్ను నేను స్మరించుకున్నప్పుడు నా నిజస్వరూపాన్ని నాకు తెలియజేసే ఆ ఒక్కరిని (గురువును/ఈశ్వరుడిని) స్మరించడమే. ప్రపంచంలో న్యాయస్థానానికి వెళ్ళినప్పుడు విషయాలను ఎలా విచారిస్తారో, అలాగే మన జీవితంలో కూడా కాలం మారుతున్న కొద్దీ ప్రతిదానిని విచారణ చేయాలి. మారుతున్న మనోభావాలలో లేదా ఆందోళనకరమైన పరిస్థితులలో మనం కొట్టుకుపోకూడదు. మనల్ని సర్వవేళలా రక్షించేది ఆ దుర్గమ్మ తల్లి మాత్రమే.

వీలైతే ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం వేళల్లో అమ్మవారి నామాన్ని లేదా మంత్రాన్ని మంత్రలేఖనంగా రాయడం చాలా మంచిది. మనకు ప్రత్యక్ష

దర్శనం కలిగినా, స్మరించినా, మనం గురువుతో కలిసి ఉన్నా లేకపోయినా, ఒక్కసారి హృదయపూర్వకంగా గురువును స్మరిస్తే మనం ఉన్న ప్రదేశమే పరమ పవిత్ర క్షేత్రంగా మారుతుంది. మన మనస్సు కూడా ఒక దివ్యమైన క్షేత్రం వంటిది; మనం గురువును స్మరించిన క్షణంలో ఆయన మన మనస్సనే క్షేత్రంలోకి ప్రవేశిస్తారు. అందరూ ఈ సత్యాన్ని మనస్సులో ఉంచుకుని, శ్రద్ధగా ప్రసాదం స్వీకరించి, ఆరోగ్యంగా ఉండాలి. శరీరం మరియు ఆలోచనల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

ఆలోచనలకు, ఆరోగ్యానికి మరియు ఆర్థిక స్థితికి మధ్య ఉన్న సంబంధం చాలా విలక్షణమైనది. మన ఆలోచనలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా ఉంటే ఆరోగ్యం బాగుంటుంది, దానితో పాటు ఆర్థిక పరిస్థితి కూడా బాగుంటుంది. కానీ ఆలోచనలు ప్రతికూలంగా, వ్యగ్రతతో ఉంటే ఆరోగ్యం క్షీణిస్తుంది; కొన్నిసార్లు సమృద్ధి ఉన్నా అనుభవించే సంతోషం ఉండదు. అంతా మన ఆలోచనల పరిణామమే. ప్రస్తుత కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా చిన్నపిల్లలకు గుండెపోటులు రావడం, తల్లులకు అనేక నాడీ సంబంధిత సమస్యలు మరియు పక్షవాతం రావడం వంటి ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాలం చాలా కఠినంగా ఉన్నందున మనం దేవుడిని రక్షణ కోరి ప్రార్థించాలి. మనం చదువుకుంటాం, ఉద్యోగాలు చేస్తాం, జీవితం ముందుకు సాగుతుంది; కానీ జీవితానికి ఒక ఉన్నతమైన ఉద్దేశ్యం ఉంది.

జీవితం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి, జీవిత నాణ్యతను ఎలా పెంచుకోవాలి అనే విషయాలపై దృష్టి పెట్టాలి. జ్ఞానులు మరియు పెద్దలు గురువు వద్దకు వెళ్ళినప్పుడు గంటల తరబడి శరీరం, దేశం మరియు దేవుడు అనే ఈ మూడింటి గురించే చర్చిస్తుంటారు. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం, దేశాన్ని ప్రేమించడం, దేవుడిని ఉపాసించడం అనేవి మన జీవితంలో అతి ముఖ్యమైన అంశాలు. మనం నిత్యం ఎంత సమయం పూజ చేస్తున్నామనే దానికంటే గురువు చూపిన మార్గంలో నడవడం ముఖ్యం. అందుకోసమే పీఠాలు మరియు ఆశ్రమాలు ఏర్పడ్డాయి. పీఠం అంటే కేవలం పూజా కార్యక్రమాలు చేసే ప్రదేశం మాత్రమే కాదు; అది ఉన్నతమైన ఆదర్శాలకు నిలయం. గురువు అంటే కేవలం ఆయన పాదాలకు పూజలు చేయడం మాత్రమే కాదు, ఆయన బోధించిన మాటలను, ఆయన చూపిన జ్ఞాన మార్గాన్ని నిష్ఠతో అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేసి జీవించడమే నిజమైన గురుభక్తి. అందరికీ దేవి కృపతో సకల శుభాలు కలగాలని, ఆరోగ్య ఆనందాలు సిద్ధించాలని గురువుగారు ఆశీర్వదించారు.




గురుదేవుల సందేశంస్పందనకు శుభారంభంభారతదేశవ్యాప్తంగా ఊరూరా జరిగే వినాయక చవితి పందిళ్ళ సందడిలో చోటు చేసుకుంటున్న విష సంస్కృతిని పరిహరించాలంటూ శివశ్రీ రమణ గురుదేవులు ఇచ్చిన సందేశంపై పలుచోట్ల స్పందన శుభారంభమైంది. ముఖ్యంగా శ్రీ గురుధామ్ ధర్మక్షేత్రం నెలకొని ఉన్న బలుసుపాడు గ్రామంలోని కొన్ని పందిళ్లు సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించడమే కాక నిమజ్జన యాత్రను కూడా పర్యావరణహితంగా చేపట్టారు. ఎడ్ల బండిపై మట్టి గణపతి ప్రతిమను మేళతాళాలతో భజనలతో నిమజ్జనానికి తోడ్కొని వెళ్లారు. ప్రత్యేక డప్పు కళాకారులతో నిమజ్జన యాత్రలను నిర్వహించారు. వీరికి శివశ్రీ గెంటేల వెంకటరమణ వసంతలక్ష్మి గురు దంపతులు తమ అభినందన పూర్వక ఆశీస్సులను అందించారు. గ్రామీణ స్థాయిలో జరిగిన ఈ మంచి సంస్కరణ ముందు ఊరులో విస్తరించి గణపతి చవితి ఉత్సవాలు జనహితంగా మారాలని భక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా తమ ఆకాంక్షలను తెలియజేసారు.








realme 9 Pro+




(శివశ్రీ రమణగురుదేవులు శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రులను పురస్కరించుకుని దుర్గమ్మ ఆరాధనను, శ్రీ రమణ భగవానుల వారి ఆత్మవిచారణను మేళవించి చేసిన ప్రవచన సారాంశం)

దేశ విదేశాలలో ఉన్న ప్రజలందరూ ఆ శ్రీ దుర్గామాత కరుణాకటాక్షాలకు పాత్రులై, సమస్త కష్టాల నుంచి విముక్తులై, అనంత జ్ఞాన వైభవాన్ని అనుభవించాలని అమ్మ స్వరూపులైన సద్గురు శివానందమూర్తి భగవానుని పాదపద్మాలకు ప్రణమిల్లుతూ.... ఈ నవరాత్రుల మొదటి రోజు ఆదివారం, చిత్తా నక్షత్రం కూడిన పవిత్రమైన సమయంలో ఈ సత్యాలుబోధించబడుతున్నాయి. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం సూర్యుడు ఆత్మకారకుడని, ఎరుకకు, 'నేనున్నాను' అనే భావానికి ప్రతీక అని, చంద్రుడు మనసుకు, కుజుడు పరాక్రమానికి కారకులని తెలిపారు. ఇచ్ఛా శక్తి, క్రియా శక్తి, జ్ఞాన శక్తి అనే త్రిశక్తులకు రూపంగా అమ్మను కొలవాలని చెప్పారు. దుర్గ అనగా దుర్గమమైనది, రక్షణ కలిగించే కోట అని అర్థం. దుర్గమాసురుడనే రాక్షసుడిని వధించినట్లే, మనలోని చెడు ఆలోచనలనే రాక్షసుల నుంచి, అజ్ఞానమనే అరిషడ్వర్గాల నుంచి ఈ తల్లి రక్షిస్తుంది.

లౌకిక దృష్టిలో కష్టాలు అంటే ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యాలు, ఈతిబాధలు అని భావిస్తాము. ఇవన్నీ వ్యవహారిక సత్యాలే అయినప్పటికీ, వాస్తవానికి ఆత్మ

వస్తువుకు ఎలాంటి గుణము, బంధనము లేదు. ఆత్మను కష్టపెట్టే వస్తువు ఈ సృష్టిలో ఏదీ లేదు. సకల భయాలకు, ఘర్షణలకు, కష్టాలకు మూల కారణం మన మనసులో ఉన్న 'నేను' అనే భావమే, కర్తృత్వ భావమే. ఈ దేహాత్మ భావనే మనుష్యులను భయభ్రాంతులకు గురిచేస్తుంది. చీకటిలో దెయ్యాలు ఉన్నాయని భయపడినట్లుగా, అజ్ఞానం వల్ల కలిగే ఆవరణ విక్షేపాల వల్ల ఈ దోషాలు ఉత్పన్నమవుతాయి. ఇంటికి గోడ ఏ విధంగా లోపలివారికి రక్షణ కల్పిస్తూనే బయటికి రాకుండా అడ్డుగా ఉంటుందో, అలాగే ఉపాధిని ఆశ్రయించిన 'నేను' అనే భావం కూడా బంధానికి, మోక్షానికి రెండింటికీ కారణమవుతోంది. ఈ దేహ భావనను తొలగించుకోవడానికి మానవ జన్మ లభించింది. దుర్గామాత ఈ కష్టాలను, కష్టాలకు మూలమైన దేహ భావనను నశింప జేస్తుంది. ఈ తొమ్మిది రోజులు అమ్మను స్మరిస్తూ 'ఓం శ్రీ మాత్రే నమః' లేదా 'ధుం దుర్గాయై నమః' వంటి నామాలను జపించడం ద్వారా రక్షణ కవచం ఏర్పడుతుంది. యద్భావం తద్భవతి అన్నట్లుగా, మన ఆలోచనలే మన బంధమోక్షాలను నిర్ణయిస్తాయి. నిద్రపోతు న్నప్పుడు దేహస్పృహ, విషయస్పృహ ఉండవు; కడుపు నిండా తిన్నా, ఉపవాసం ఉన్నా గాఢ నిద్రలో ఎలాంటి భావాలు ఉండవు. మెలుకువ రాగానే ఉపాధితో పాటు అనేక భావాలు, కష్టాలు చుట్టుముడ తాయి. దీనిని బట్టి కష్టాలన్నీ ఉపాధికి సంబంధించినవే కానీ ఆత్మకు కాదని స్పష్టమవుతుంది. గురువుకు, దుర్గామాతకు ఎలాంటి భేదమూ లేదు.

సద్గురువులు తమ బోధనల ద్వారా జీవుడిని అజ్ఞానం నుంచి జ్ఞానం వైపు నడిపిస్తారు. భౌతిక తల్లి జన్మనిచ్చి ప్రపంచంలోకి తీసుకెళ్తే, దుర్గామాత మరియు సద్గురువు చేయి పట్టుకుని పరమాత్మ వైపు, ముక్తి మార్గం వైపు నడిపిస్తారు. గణపతి బుద్ధికి, కుమారస్వామి శక్తికి ప్రతీకలుగా నిలవగా, శివుడు అస్తిత్వానికి ప్రతీకగా ఉంటూ, వీరందరి సమ్మిళిత పూర్ణ రూపమే అమ్మ దుర్గమ్మ అని వివరించారు. గురువుల మార్గదర్శకత్వంలో ఈ కాలాన్ని సద్వినియోగం చేసుకుని, దేహమే తాను అనే భ్రమను వీడి, చైతన్య స్పృహను పొందడమే సాధన ముఖ్య ఉద్దేశం. భగవాన్ శ్రీ రమణ మహర్షుల బోధనలను వివరిస్తూ, ఈ జగత్తులో అంతా ఒకే ఏకత, ఒకే సత్యం ఉందని తెలిపారు. "నేను లేకపోతే ఈ లోకం

ఎట్లుంటుంది?" అనే ప్రశ్నకు సమాధానంగా, నీ పూర్వీకుల కాలంలో నువ్వు లేవు, నీ తరువాతి కాలంలోనూ నువ్వు ఉండవు, అయినా ఈ ప్రపంచం నిరంతరం నడుస్తూనే ఉంటుందని చెప్పారు. 'నేను' అనగా ప్రస్తుత అస్తిత్వాన్ని, కాలంతో ముడిపడిన చైతన్య ప్రవాహాన్ని సూచిస్తుంది. ఉపాధి ఏర్పడినప్పుడే కాలం, జగత్తు, జీవుడు, ఈశ్వరుడు గోచరిస్తారు. నిద్ర మరియు మెలుకువలకు మధ్య ఉన్న సంధి బిందువే ఆత్మ. గడియారంలో సెకన్ల, నిమిషాల, గంటల ముళ్లు వేరువేరుగా కనిపించినప్పటికీ, వాటిని నడిపించే శక్తి ఒకే బ్యాటరీ లేదా విద్యుత్ అయినట్లుగా, ఈ స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలను నడిపించే పరమ శక్తి ఒక్కటే. ఫ్యాన్‌కు, టీవీకి, ఫ్రిడ్జ్‌కు వేర్వేరు రూపాలు ఉన్నప్పటికీ వాటిని నడిపే విద్యుత్ శక్తి ఒక్కటే అయినట్లు, సమస్త సృష్టిని సృజించి, పోషించి, లయం చేసే మహాశక్తియే అమ్మ దుర్గమ్మ. ఎలక్ట్రీషియన్‌కు కరెంట్ ఎలా కనిపిస్తుందో, జ్ఞానికి సకల జీవులలోనూ ఆత్మ అలాగే గోచరిస్తుంది.

చెట్టుకు బెరుడు ఎలాగో మనిషికి తోలు అలాగే ఉంటుంది, కానీ అన్నింటిలోనూ ఉండే సత్తా ఒక్కటే. ఈ సత్యాన్ని గ్రహించలేకపోవడమే దుర్గమం లేదా అడ్డంకి. తనను తాను తెలుసుకోవడం అంటే వేరే ఎక్కడో వెతకడం కాక, సృష్టిలో ఏది చూసినా ఆ పరమశక్తిని దర్శించడమే. రామకృష్ణ పరమహంసకు అమ్మ ఒడిలో కూర్చోపెట్టుకుని ముద్దలు పెట్టిన కథను స్మరిస్తూ, భారతదేశంలో అవతరించిన సద్గురు శివానంద భగవానుల లాంటి మహనీయులు ఈ తత్త్వాన్ని సులువుగా అందరికీ అందించారని గుర్తుచేశారు.

అంతిమంగా, తల తిప్పి చూస్తే నువ్వు అనంతుడవు, అచ్యుతుడవు అనే సత్యం బోధపడుతుంది. శివునికి ఏ స్పృహ అయితే ఉందో, అదే స్పృహ ప్రతి మనిషిలోనూ వ్యాపించి ఉంది. ఈ నవరాత్రి దినాలలో బాహ్య ఇంద్రియాలకు దాసులం కాకుండా, సమస్త సృష్టిలోనూ, మనలోనూ ఉన్నది ఆ దుర్గా స్వరూపమేనని తెలుసుకోవాలి. ఈ తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో అమ్మను ఆరాధిస్తూ, కష్టమనే భావనను పూర్తిగా తొలగించుకుని, అనంత జ్ఞాన వైభవాన్ని అనుభవించాలని ప్రార్థిస్తూ ఈ ప్రసంగం ముగిసింది.




"మీరే ప్రపంచం" అనే జిడ్డు కృష్ణమూర్తి గారి ప్రసిద్ధ రచనలోని అంశం ఆధారంగా చేసుకుని, బాహ్య ప్రపంచానికి మరియు అంతరాత్మకు మధ్య ఉన్న సంబంధాన్ని ఈ ప్రవచనం ద్వారా శివశ్రీ రమణ గురుదేవులు చర్చించారు. ప్రపంచం వేరు, మనం వేరు అనే భ్రమయే మానవ అస్తిత్వంలో విభజనలకు కారణమవుతోంది. ఈ దేహ చైతన్యం ఎంత బలంగా పనిచేస్తుందంటే, అది విశ్వాన్ని, వ్యక్తిని, దైవాన్ని వేర్వేరు అస్తిత్వాలుగా ప్రదర్శిస్తుంది. అయితే వీటన్నింటినీ అధిగమించడమే అసలైన ఆధ్యాత్మిక సాధన. ప్రేమ పేరుతో మనం చేసే బాహ్య సంబంధాలు మరియు అంతరాత్మలో నివసించే పరమాత్మతో మన సంబంధం కేవలం ఆలోచనల ఫలితం కాకూడదు. ప్రేమ అంటే సరైన అవగాహన, సరైన దృక్పథం మరియు సరైన మార్గం. చూసేవాడు, చూసే క్రియ, చూడబడే వస్తువు అనే త్రయం ఎక్కడైతే ఉంటుందో అక్కడ సంఘర్షణ ఉద్భవిస్తుంది. చూసేవానికి, చూడబడేదానికి మధ్య విభజన ఉన్నప్పుడే మానవ సంఘర్షణలన్నింటికీ అదే మూలం అవుతుంది. ఈ సంఘర్షణే దుఃఖానికి కారణమవుతుంది.?జీవితంలో మనం నిద్రలేచినప్పటి నుండి నిద్రపోయే వరకు ఈ త్రిపుటి ఎలా ఉద్భవిస్తుంది, ఎప్పుడు అదృశ్యమవుతుంది అనే అంశాన్ని పరిశీలించాలి. ఒక సినిమా చూస్తున్నప్పుడు, ఏకాగ్రతతో పుస్తకం చదువుతున్నప్పుడు లేదా ఏదైనా పనిలో పూర్తిగా లీనమైనప్పుడు

చూసేవాడు, చూసే క్రియ, చూడబడే వస్తువు అనే త్రయం అదృశ్యమవుతుంది. చైతన్యం తన సహజ ప్రవాహంలో ఉన్నప్పుడు దానిలో ఎటువంటి విభజన ఉండదు. మనస్సే జ్ఞానం, జ్ఞానే మనస్సు. భౌతిక ప్రపంచాన్ని గ్రహించడానికి ఉపయోగపడే ఆ శక్తియే గ్రహణ జ్ఞాన శక్తి. అయితే ఈ విభజన ఎప్పుడు ఏర్పడుతుంది, ఎందుకు ఏర్పడుతుంది అనే విషయాలను హేతుబద్ధంగా పరిశీలించాలి. బస్సులో ఉన్నప్పుడు పక్క బస్సు కదిలిన మన బస్సు కదులుతున్న భ్రమ కలిగినట్లే, మనసులో కూడా అనేక భ్రమలు, గందరగోళాలు ఏర్పడుతుంటాయి. బస్సు కదులుతుందా లేదా అని వాదించడం ద్వారా పరిశీలకుడు అదృశ్యం కాడు; ఏ అవగాహన అయితే మనకు అంతర్గత సంఘర్షణను కలిగిస్తుందో, దాని నుండి బయటపడటమే పరిశీలకుని అంతానికి దారితీస్తుంది. సంఘర్షణ తొలగిపోయినప్పుడు జ్ఞానం మాత్రమే మిగులుతుంది. జ్ఞానం అంటే కాలాతీతమైన శాంతి మరియు ఆనందం తప్ప వేరేది కాదు. చూసేవానికి, చూడబడేదానికి మధ్య ఎటువంటి విభజన లేదని గ్రహించడమే అసలైన జ్ఞానం.?కర్త, అకర్త మరియు కర్త యొక్క లక్షణాల విశదీకరణ జరగాలి. కర్త ప్రధానంగా స్మృతితో కూడి ఉంటాడు. గతం లేకపోతే కర్త ఉనికి ఎక్కడి నుండి వస్తుంది? జ్ఞాపకశక్తి లేదా గతం చేసే ప్రధానమైన పని కర్తను సృష్టించడం. మనం ఒక పనిచేశామని, తిన్నామని తెలిపే జ్ఞానం గతం ద్వారానే సాధ్యమవుతుంది. భవిష్యత్తు, గతం, వర్తమానం అనే కాలాల ప్రవాహంలో గతం అనేది పరమాత్మ ప్రసాదించిన ఒక అద్భుతమైన వరం. స్మృతి లేకపోతే పరమాత్మను దర్శించే అవకాశం లేదు. నిర్గుణోపాసన అంటే ఉన్న జ్ఞాపకాన్ని, గతాన్ని సంపూర్ణంగా స్పృహతో అర్థం చేసుకోవడమే. గతం మూడు గుణాలుగా, సృష్టి స్థితిలయాలుగా, కాలాలుగా మారింది. ఆ గతాన్ని, జ్ఞాపకాలను సరిగ్గా అర్థం చేసుకుంటే అది పరమ తపస్సు అవుతుంది. జ్ఞాపకాన్ని సరిగ్గా అర్థం చేసుకోకపోతే అది శాపంగా మారుతుంది. గతాన్ని పరిశీలించినప్పుడు కర్త మరియు పరిశీలకుడు అదృశ్యమవుతారు. నది ప్రవాహం మరియు సాక్షి ఉదాహరణ ద్వారా ఈ సత్యాన్ని మరింత స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. ప్రవహించే నది ఎంత చంచలంగా ఉంటుందో మన మనసు కూడా అంతే చంచలంగా ఉంటుంది. కానీ ఆ నది ప్రవాహాన్ని, దాని కదలికలను గమనిస్తున్న సాక్షి మాత్రం ఎప్పుడూ

కదలనిదే. అరుణాచల క్షేత్ర తత్వాన్ని వివరిస్తూ, కదలని ఆ మహాశివుడు ఈ అనంత ప్రపంచాన్ని కదిలిస్తూ, దానికి జీవం పోస్తున్నాడని చెప్పబడింది. జ్ఞానం చలనం లేనిది. ద్రష్ట లేకుండా ఏ వస్తువును తెలుసుకోలేము. శరీరం జడమైనది, ఆత్మ స్వయంగా తనను తాను చూసుకోలేదు. జ్ఞాన శక్తి మరియు కర్మ శక్తి కలిసినప్పుడే ద్రష్ట ఉనికిలోకి వస్తుంది. ప్రయాణాలు చేసేది మనం, కాశీ లేదా ఊరు ఎక్కడికీ వెళ్ళవు; వాటిని మన చైతన్య శక్తే దర్శిస్తుంది. ఆ ద్రష్ట ఎప్పుడూ చలనం లేనిదిగానే ఉంటుంది. గురువు యొక్క ప్రాముఖ్యతను మరియు సద్గురువుల సాన్నిధ్యాన్ని మనం అత్యంత భక్తితో సద్వినియోగం చేసుకోవాలి. సద్గురు శివానంద భగవానుల వంటి మహనీయులు శిష్యుని మానసిక స్థితిని, అనుభవాన్ని గమనించి మాట్లాడుతారు. గురువును చూడగానే చేసే నమస్కారం కేవలం బాహ్యమైనది కాదు, అది అహంభావం విడిచిపెట్టే వినయానికి ప్రతీక. గురువు సన్నిధిలో ఎల్లప్పుడూ ఆత్మభావంతో ఉండాలి. మన జీవితంలో జ్ఞాపకాలు ఎంతటి ప్రభావాన్ని చూపుతాయో, భోజనం చేసినా చేయలేదనే విషయాలు కూడా ఎలా మరచిపోతారో, గురువుల గ్రహణ పరిధి భౌతిక విషయాలకు అతీతంగా ఉంటుందని ఉదాహరణ ద్వారా చెప్పబడింది. తాతగారిని లేదా గతించిన వారిని తలచుకుని బాధపడే విచారాన్ని గమనించడమే నిర్గుణోపాసన. ఏ సంఘటన లేకపోయినా కలిగే విచారాన్ని గమనించడం, జ్ఞాపకాల ప్రవాహాన్ని సాక్షిగా వీక్షించడం ద్వారా భ్రమలు తొలగిపోతాయి. మనసులోని భ్రమ, ద్వంద్వ భావన, విభజన భావన మరియు కర్త అనే భావనలను పూర్తిగా అర్థం చేసుకుని వాటి నుండి విముక్తి పొందడమే నిర్గుణోపాసన అని ఈ ప్రవచనం బోధిస్తుంది. ఎప్పుడైతే పరిశీలకుడు, పరిశీలించబడేది అనే విభజన అదృశ్యమవుతుందో, అప్పుడే పరమాత్మ అనుభూతి కలుగుతుంది. సద్గురువుల బోధనలను శ్రద్ధతో ఆలకించి, ఆచరణలో పెట్టినట్లయితే మానవ సంఘర్షణలు నశించి, శాశ్వతమైన ఆనందం మరియు శాంతి ప్రాప్తిస్తాయి. ఈ అద్భుతమైన జ్ఞానాన్ని ఈ తత్వాన్ని అందరూ తమ జీవితంలో ఆచరించి సత్యం గ్రహించాలని నా ఆకాంక్ష.

* * * * *




భగవాన్ రమణ మహర్షి తత్వబోధపై శివశ్రీ రమణ గురుదేవుల జ్ఞాన విచారణ.

అహం మరియు ఆత్మల స్వరూప స్వభావాలను, ధ్యానంలో వాటి అనుభవాలను మనం తెలుసుకోవాలి. అహం యొక్క లక్షణాలను ఎంత బాగా అర్థం చేసుకుంటే, ఆత్మ యొక్క లక్షణాలను అంత సహజంగానే అర్థం చేసుకోగలుగుతాము. మనం ధ్యానంలోకి వెళ్ళినప్పుడు అహం ఉండదు; అనగా దేహ–మనస్సుతో స్పర్శ, సంబంధం లేదా తాదాత్మ్యం లేనప్పుడు 'తెలుసుకునే' శక్తి కరిగిపోతుంది. 'తెలియబడే' శక్తి కాదు, కేవలం 'తెలుసుకునే' శక్తి నశిస్తుంది. ధ్యానం చేస్తున్నప్పుడు ఆ తెలుసుకునే శక్తి ప్రవేశిస్తుంది మరియు ఒకసారి లోతుగా లోపలికి వెళ్ళాక 'ఓంకార నాదం' తెలుస్తుంది. "నమః శివాయ" అని జపిస్తే, ఆయనను చూసినప్పుడు ఆ విషయం తెలుస్తుంది, ఆ కర్మను మీరే చేస్తున్నారనే స్పృహ కూడా ఉంటుంది. ధ్యానంలో ఏం జరుగుతుందంటే, కర్తను కర్మను చూస్తున్నప్పటికీ, ఆ కర్మ అదృశ్య మవుతుంది, అలాగే కర్త కూడా అదృశ్యమవుతాడు. మంత్రాన్ని దాటి మరింత లోతుగా అంతర్ముఖులైనప్పుడు, ఈ దేహ–మనస్సుతో ఉన్న సంబంధం కోల్పోతుంది, తెలుసుకునే శక్తి క్షీణించిపోతుంది. అప్పుడు కర్త గానీ, కర్మ గానీ కనిపించవు; అతను ఏం చేస్తున్నాడు, ఎందుకు చేస్తున్నాడు, కోరుకునేది ఏమిటి అనేవి అదృశ్య మవుతాయి. అక్కడ ఆలోచన గానీ, మేధస్సు గానీ ఉండవు; పరిశీలకుడు లేదా కర్త ఉండడు, "నేను చూస్తున్నాను" అనే క్రియ కూడా ఉండదు.మరి ఫలితంగా ఏమి మిగులుతుంది? "మీరు తెలుసుకుంటున్నారు" కానీ "తెలుసుకునే క్రియ"

మాత్రం ఉండదు, ఆ తెలుసుకునే శక్తి పోతుంది. ఆ "నేను" అనబడే కర్తకు ఏమవుతుంది? ఈ శరీరం మాత్రమే దేనినైనా లేదా అస్తిత్వాన్ని తెలుసుకుంటుందనే భావన ఉంటుంది. చైతన్యం శరీరంతో సంబంధాన్ని కోల్పోయినప్పుడు దానికి కారణం దేనికి ఆపాదించాలి? ఆపాదించాలంటే అహం తప్పక ఉండాలి. అహం లేకపోతే ఏది "ఉన్నదో" అది అలాగే ఉండిపోతుంది, "ఉన్నది ఏదో ఒకటి" ఉందని మాత్రమే తెలుస్తుంది. కేవలం పుస్తకాల పాండిత్యం మిమ్మల్ని ఇంతవరకే తీసుకువెళ్ళగలదు, దీనిని తప్పక ప్రయత్నించి అనుభవపూర్వకంగా తెలుసుకోవాలి. ఇది దేని లక్షణం? చైతన్యం, ఉనికి, లేదా ఉనికి తర్వాత దాని లక్షణమా? దేహ–మనస్సులతో ముడిపడి ఉన్నది అహం యొక్క లక్షణమా లేక ఆత్మ యొక్క లక్షణమా? "అహం" అనేది శుద్ధమైన చైతన్యం; దేహ–మనస్సులు ఏకమైన తర్వాత అది "అహంకారంగా మారుతుంది.ఇది ఆత్మదా లేక అహంకి సంబంధించినదా అనేది పరిశీలించాలి. ఉదాహరణకు ఒక గలగల శబ్దం వస్తుంది; అది ఫ్యాన్ యొక్క లక్షణమా లేక విద్యుత్తు యొక్క లక్షణమా? విద్యుత్తుకు శబ్దం లేదని చూశాం కాబట్టి అది గ్రహిస్తాము. స్వయంగా జ్ఞానాన్ని పరిశీలించుకోకుండా పుస్తకాలపై ఆధారపడటం సరైనది కాదు. తార్కికం అంటే విద్యుత్ శక్తిని, ఫ్యాన్‌ను చూడటం మరియు ఆ రెండింటి మధ్య తేడాను తెలుసుకోవడం. అసలు ఈ అంతరాయం ఏమిటి? ఆ శబ్దం ఏమిటి? ఈ సమస్యను ఎలా చూడాలి? ఆ శబ్దాన్ని తప్పక తొలగించాలి. ఇది విద్యుత్తు లక్షణమా లేక ఫ్యాన్ లక్షణమా అని తికమక పడుతుంటే, చర్య ద్వారా మాత్రమే తర్కం దానిని వెల్లడిస్తుంది. అక్కడ గమనించే చర్య ఒకటి ఉండాలి; చూస్తే అది ఫ్యాన్ శబ్దమని తెలుస్తుంది.ఇప్పుడు ఆలోచనల సంగతి ఏమిటి? ఈ ఆలోచన ఆత్మ యొక్క లక్షణమా లేక అహం యొక్క లక్షణమా? దానిని ఆలోచనతో పాటుగా గుర్తిస్తారా, లేక అహానికి ఆపాదిస్తారా? మనస్సు యొక్క ఈ ప్రక్రియలన్నీ?దానిలోని గుణాలు, వక్రీకరణలు మరియు భావనలు?అన్నీ ఆలోచనలో భాగాలే. "ఇది కూడా ఆలోచనలో ఒక భాగమే" అని చెప్పే స్థాయికి చేరుకున్నప్పుడు ఏమి జరుగుతుందో తెలుసా? అప్పుడు ఈ విషయాలు మొదట అదృశ్యమవుతాయి, బాధలు మాయమవుతాయి. ఆ ఆలోచనను గుర్తిస్తే, దాని వెనుక ఉన్న రూపరహిత, గుణరహిత, మరియు నిష్కళంకమైన స్థితి అర్థం చేసుకున్న

ఆలోచన యొక్క పరిశీలనగా అకస్మాత్తుగా మన అనుభవంలోకి వస్తుంది. నిద్రలో ఓంకారాన్ని వింటున్నారనేది అక్కడ స్పష్టంగా ఉండదు, కానీ ఆ ప్రక్రియ జరుగుతుంది. మేల్కొన్న తర్వాత "నేను ఓంకారాన్ని వింటున్నాను" అని మనం అంటాం. నేను కర్తను, కర్మను చూస్తున్నాను; ఈ కర్త మరియు కర్మల స్వభావమే అహం యొక్క స్వభావం. అహం వ్యక్తమయ్యే చోట ఒక లక్షణం, వ్యక్తమవ్వని చోట మరొక లక్షణం ఉంటుంది. నిద్ర మరియు మెలకువ దీనికి ఉదాహరణలు. మెలుకువలో అహం ఉన్నప్పుడు అనుభవం ఎలా ఉంటుంది, అహం లేని నిద్రలో ఎలా ఉంటుందో గమనించాలి. మొదట కర్త మరియు కర్మ రెండూ ఒకే ప్రక్రియలని అర్థం చేసుకుంటే, మనం దేనిలో ఉన్నామో బోధపడుతుంది. అంతిమ అంచు వరకు వెళ్ళినప్పుడు, ఒక శాస్త్రవేత్త ఆ స్థాయికి వెళ్ళి దానిలోకి జారిపోతాడు. నిద్రలో అహం ఉండదని, మెలుకువలో అహం లేకుండా ఉండటం సాధ్యం కాదని మనకు తెలుసు. ధ్యానంలో అహం ఉండదు; అహం లేని జీవితంలో ఆలోచనను గమనిస్తున్నప్పుడు అహం కదులుతుంది. అర్థమయ్యాక ఆలోచన మిగిలి ఉంటుందా అంటే ఉంటుంది, కానీ ఇకపై మిమ్మల్ని మీరు, ఆత్మను, పరమాత్మను లేదా దేవుడిని వెతకడానికి బయలుదేరరు. అవగాహనలో వచ్చే మార్పు అదే; అది తెలిశాక ధ్యానాన్ని ఆపడం అనేదే ఉండదు. అందరూ అహం యొక్క పనే చేస్తున్నారు. ఆలోచన అవసరం లేదని అర్థం చేసుకున్నప్పుడు దాని గురించి ఆలోచించరు. అహంకారం లేని 'నేను' లోకి ప్రవేశించినప్పుడు సుఖం, దుఃఖం, వేడి, చలి అనే లేమి స్థితులన్నీ కరిగిపోతాయి. భగవాన్ రమణ మహర్షి చెప్పినట్లుగా, మనస్సు బయటి వైపు ప్రవహిస్తున్నంత కాలం దానిని వెనక్కి తీసుకువచ్చి మనస్సు యొక్క మూలంలో ఉంచాలి. మనస్సు అశాంతంగా మారినప్పుడు దానిని 'నేను' అనే గుణమా లేక అహం యొక్క గుణమా అని పరిశీలించాలి. జపం కూడా అందులో ఒక భాగమే. రాత్రి నిద్రలో ఏంచేసేవారు? ఇది 'నేను' మరియు అహం యొక్క గుణం. ఈ మనస్సు పదే పదే రామ నామం, కృష్ణ నామం, శివ పంచాక్షరి వంటి పవిత్ర నామాలను జపించడం ద్వారా ఆ పవిత్ర భావనలో భాగమవుతుంది. మంత్ర జపం చేసేటప్పుడు చెడు ఆలోచనలు వస్తే వాటిని మూలంలోనే ఉంచాలి. ప్రతిసారీ మనస్సును మూలానికి తీసుకువస్తున్నప్పుడు, 'నేను' అనే భావన అహం

యొక్క గుణంగా మారినందున "నేతి, నేతి" (ఇది కాదు, ఇది కాదు) అని అంటారు. దానితో ఎంత ఎక్కువ కాలం సంబంధం కొనసాగిస్తారో, అది అంతగా సిద్ధిగా, దైవిక శక్తులుగా మారుతుంది. మనస్సు చెడ్డవారి స్నేహాన్ని విడిచిపెట్టి మంచివారితో ఉండటం ద్వారా బలాన్ని పొందుతుంది. మనస్సు పెరిగేకొద్దీ అహంకారంతో కాకుండా దానితో ఉన్న సంబంధం వల్ల బాధ కలిగిస్తున్న విషయాల గుణాలు నెమ్మదిగా క్షీణిస్తాయి. ఆ అహం అనే గుణం క్షీణించి, మరింత క్షీణించిన తర్వాత ఇంకేమీ మిగలదు, అది ఒక అనుభవంగా మారుతుంది. పరమాత్మ కోసం నా స్వంత గుణాలను మరియు మూడు గుణాలను అర్థం చేసుకోవడం ద్వారా, జీవుని గుణమైన దుఃఖం తొలగిపోతుంది. భగవాన్ మనకు పరమాత్మలో ఇదే 'అర్పణ' అని చెప్పారు. భగవాన్ రమణ మహర్షి, ఆది శంకరుల వారు, సద్గురు శివానంద భగవానుల వారు అందించే అమృత జ్ఞాన ప్రవాహ సారం ఇది. మాతృభూమికి విజయం కలుగుగాక!



భాద్రపద మాస అమావాస్య మహాలయపక్ష ముగింపును పురస్కరించుకొని లోక కళ్యాణం కోసం శ్రీ గురుధామ్ ధర్మక్షేత్రంలో శివశ్రీ గెంటేల వెంకటరమణ వసంతలక్ష్మి గురు దంపతులు నిర్వహించిన రుద్రాభిషేకం.




శ్రీనిసర్గదత్త మహారాజు వారి "నిసర్గదత్త మహారాజు వారితో ధ్యానాలు" గ్రంథంలోని బోధలపై అధ్యాయంపై శివశ్రీ రమణ గురుదేవుల ప్రవచన సారాంశం

ఎక్కడ విజ్ఞాన శాస్త్రము ముగిసిపోవునో, అక్కడ ఆధ్యాత్మిక అర్థం యొక్క నిగూఢమైన శోధన ప్రారంభమవుతుంది. విజ్ఞాన శాస్త్రమంతా బయట ప్రపంచంలో లాభాలను, శక్తులను తెలుసుకోవడం గురించే చెబుతుంది. ఉదాహరణకు నీళ్లలో, బొగ్గులో, ఆయిల్‌లో కరెంట్ ఉందని కనుగొని, ఆ విద్యుత్ శక్తి ద్వారా ఫ్యాన్లు, ఫ్రిడ్జ్‌లు, ఏసీలు, టీవీలు వంటి ఎన్నో పరికరాలను నడిపించి, దాని ద్వారా ఉపయోగాలు పొందడాన్ని సైన్స్ అంటారు. అయితే, ఈ సృష్టి అంతా వ్యాపించి ఉన్న ఆ శక్తికి, మనం దైవం అని పిలుస్తున్న పరమాత్మకు ఏమైనా సంబంధం ఉందా అని శోధించడమే స్వీయ జ్ఞానం, స్వరూప జ్ఞానం లేదా ఆధ్యాత్మికత అవుతుంది. ఉనికికి ఉపాధితో సంబంధం కలిగినప్పుడే ఇచ్ఛా శక్తి, క్రియా శక్తి, జ్ఞాన శక్తి అనే మూడు శక్తులు ఉపాధి ద్వారా వస్తాయి. కరెంట్ ఫ్యాన్‌లోకి వచ్చాక ఫ్యాన్ తిరగడానికి విద్యుత్ శక్తి సహాయపడుతుంది కానీ, కేవలం కరెంట్ గాలి ఇవ్వదు; అది ఒక పనిముట్టు లోకి వెళ్లినప్పుడే వినియోగంలోకి వస్తుంది. అట్లాగే మన లోపలి ఉనికి ఉపాధితో కలిసినప్పుడు ఇంద్రియాల ద్వారా శక్తులు సంక్రమిస్తాయి. మూలాన్ని కనుగొనడమే విచారణ. నిత్య జీవితంలో మనం అద్దంలో చూసుకుని తల దువ్వుకోవడం, కూరగాయల షాప్‌లో కూరలను ఎంపిక

చేసుకోవడం, హోటల్‌లో గదిని బాత్రూమ్‌ను గుర్తించడం వంటి ప్రతి పనిలోనూ విచారణ నిగూఢంగా ఇమిడి ఉంటుంది. విచారణ లేని జీవితం గానీ, వేదాంతం గానీ, సైన్స్ గానీ లేదు. నిర్గుణోపాసన అంటే దేవుడికి రూపం లేదని, ఆత్మకు గుణం లేదని తెలుసుకోవడం. కొందరికి పూజలు, విగ్రహారాధన ఇష్టం ఉన్నప్పుడు విచారణ, నిర్గుణోపాసన ఎలా చేయాలనే సందేహం వస్తుంది. దానికి గురువుగారు చెప్పిన అత్యంత సులువైన మార్గం మెలుకువ వచ్చిన దగ్గర నుంచి పడుకునేంతవరకు మితంగా, కావలసినంతగా తినడం మరియు అవసరమైనంత మాత్రమే మాట్లాడడం. ఇదే అసలైన నిర్గుణోపాసన మరియు విచారణ. ఉనికికి దేహంతో సంబంధం ఏర్పడినప్పుడు గుణాలు వస్తాయి. నిద్రపోతున్నప్పుడు గుణాలు ఉండవు, మెలుకువ రాగానే గుణాలు వస్తాయి. ఈ గుణాలు రజస్సు, తమస్సు రూపంలో అతిగా ప్రవర్తించడం వల్ల (అతిచారం వల్ల) పరమాత్మను తెలుసుకునే దృష్టి సన్నగిల్లుతుంది. కాబట్టి గుణాలను సమపాళ్లలో, మితంగా ఉంచుకోవడం ద్వారానే పరమాత్మ అనుభవంలోకి వస్తాడు. మనం జీవనంలో ప్రకృతి ఎలా నడుస్తుంది, దేహం ఎలా పుట్టి పెరిగి మరణిస్తుంది, అలాగే మనసు లేదా తెలుసుకునే శక్తి ఎప్పుడు వచ్చింది అనే ఈ మూడింటిని పరిశీలించడమే అసలైన విచారణ. నిద్ర నుంచి మెలుకువ వచ్చినప్పుడే దేహానికి తెలుసుకునే శక్తి వస్తుంది, దాన్నే మనసు అన్నారు. జీవుడు అంటే జాగ్రత్, స్వప్న, సుషుప్తి అనే మూడు అవస్థల కలయిక. ఈ దేహ భావన, జీవ భావన, దేహాత్మ భావనల పరిధిలోనే మన కోరికలన్నీ తిరుగుతుంటాయి. జ్ఞానిని ఎలా గుర్తించాలనే ప్రశ్నకు సమాధానంగా, ఊయలలో ఉన్న పసిపాప మాటలకు కూడా పనులు చేయించే శక్తి ఉన్నట్లుగా, జ్ఞాని కూడా నిగూఢమైన చైతన్యంతో ఉంటాడని తెలిపారు. చివరికి శూన్యము అంటే ఏమిటనే దానిపై స్పష్టత ఇస్తూ, మనం బాహ్య విషయాల నుంచి తాత్కాలికంగా వెనక్కి వెళ్లి లోపల ఏ గుణమూ లేని స్థితిని అనుభవించినప్పుడు అక్కడ కలిగేది శూన్యం కాదని, అది మనసుకు తోచని విసుగు అని చెప్పారు. ఆ శూన్యతను మీ మనసు గమనించి అక్కడ శాంతినో, ఆనందాన్నో అనుభవిస్తే అది శూన్యత కాదు, పూర్ణత అవుతుంది. ఇది నిర్గుణోపాసన వల్లే సాధ్యం. నిజంగా భక్తిశ్రద్ధలతో గురువును కలిశాక ఇక దేన్ని కలవాలనిపించదు. అంటే ఇక దీనిపై ఆసక్తి ఉండదు. అలాంటి

అంతఃస్థితిని నిస్సంగత్వం అంటారు. గురువుతో సంభాషించడం అంటే కేవలం మాట్లాడడం కాదు, ప్రశ్నించడం ద్వారా జ్ఞానాన్ని సంపాదించడం. సాధనలు ఎన్నో రకాలుగా చేయవచ్చు. అన్నిటి పరమగమ్యము ఒక్కటే. వెన్నుపూసలో ఉండే షట్ చక్రాలలో మనసును లగ్నం చేసి ఆంతరిక స్పందనలను అనుభవించే క్రియాయోగ సాధన ద్వారా కూడా తెలుసుకునేది ఈ సత్యాన్నే. పవిత్రమైన మనసుంటే ప్రతి ఒక్కరూ ఈ అంతర్గత చైతన్యాన్ని అనుభవంగా పొందవచ్చు.

## మధుర స్మృతులు

**సద్గురు శ్రీ శివానందమూర్తి భగవానుల వారికి 2015లో శ్రీగురుధాం ధర్మక్షేత్రంలో శివశ్రీ గెంటేల వెంకటరమణ గురుదంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన జగద్గురు పట్టాభిషేక శోభాయాత్ర, పల్లకిసేవ.**








(ధ్యానము, ధర్మము, పురుషార్థాలు మరియు గురుతత్వము గురించి
శివశ్రీ రమణ గురుదేవులు చేసిన ప్రవచన సారాంశం)

ఒక సత్పురుషుడితో లేదా ఉన్నత చైతన్య స్థాయి ఉన్న గురువుతో పరిచయం ఏర్పడినప్పుడు, ఆ సంబంధాన్ని పదే పదే నిలబెట్టుకోవాల్సిన బాధ్యత శిష్యుడిదే అయి ఉంటుంది. సముద్రపు అలలు ఒడ్డుకు వచ్చి నీటిని ఇచ్చి వెళ్ళిపోతాయి, కానీ ఒడ్డు ఆ నీటిని ఎంతవరకు పీల్చుకుంటుంది అనేది దానిపైనే ఆధారపడి ఉంటుంది. మనకు స్థూల, సూక్ష్మ, కారణ దేహాలు ఉన్నాయి. స్థూల దేహం బాహ్య పనుల కోసం, సూక్ష్మ దేహం కోరికల కోసం ఉపయోగపడితే, కారణ దేహం జ్ఞానం కోసం ఏర్పడింది. ఎరుక మనసు దాకా వచ్చినప్పుడు, ఆ ఎరుకను తెలుసుకోవాలనే ఆకాంక్ష మనసుకు కలగడమే నిజమైన శిష్యుడి లక్షణం. ఒక సాధకుడికి లేదా శిష్యుడికి గురువుతో లభించిన పరిచయాన్ని సరైన రీతిలో వాడుకోవడమే ధర్మము, ఆ ధర్మం ప్రకారం నడుచుకోవటమే ధ్యానము, దాని ద్వారా సిద్ధించేదే ముక్తి. భూమి సూర్యుడి చుట్టూ తిరగడం వల్ల పగలు, రాత్రులు ఏర్పడి సమస్త జీవరాశి పోషించబడుతోంది. ఈ సృష్టి వెనుక ఉన్న అనంతమైన స్పృహను గ్రహించడమే ధ్యానం, పురుషార్థం మరియు ముక్తి. మనం సాధారణంగా పరమాత్మను ఆలోచనలలోని బాహ్య పదార్థాలలో వెతుకుతుంటాం, కానీ ఆలోచనల మధ్య ఉన్న అంతర్ పదార్థంలో వెతకడమే అసలైన అంతరార్థం. ఒక క్షణం మౌనం వహిస్తే, రెండు ధ్వనుల మధ్య, రెండు అక్షరాల మధ్య, రెండు పదాల

మధ్య నిశ్శబ్దంగా ఉన్న నాదం బోధపడుతుంది. ఉదాహరణకు, ఎక్కడో దెయ్యం ఉందేమో అనే భయం కలిగినప్పుడు, ఆ భయం బయట ఎక్కడో లేదు, మన ఆలోచనల మధ్యలోనే ఉత్పన్నమవుతోంది. ఆలోచనల మధ్య ఉన్న ఆ భయాన్ని, అజ్ఞానాన్ని పోగొడితే బాహ్యంగా భయానికి తావుండదు. పురుషార్థాలలో చివరిదైన మోక్షాన్ని పొందడానికి ధ్యానం, జ్ఞానం ఎంతగానో అవసరం. మన మనసులో ఉన్న అన్ని ఆలోచనలను వదిలిపెట్టి, ఒకే ఒక దానిపై ఏకాగ్రం చేసిన తర్వాత, ఆ చివరి ఆలోచన కూడా తొలగిపోగా మిగిలే సహజమైన స్థితినే ధ్యానం అని, మోక్షం అని, జ్ఞానం అని అంటారు.లౌకిక జీవితంలో ఒక విద్యార్థి చదువుపై గానీ, ఒక వ్యక్తి తన కోరికపై గానీ మనసును లగ్నం చేసి దానిని సాధించడం కూడా ఒక రకమైన ధ్యానమే. కోరికను పట్టుకోవడం కామం అయితే, దానికి కారణమైన ప్రయోజనం అర్థం, ఆ కోరిక తీరిన తర్వాత దాని నుంచి విడుదల పొందడమే ముక్తి. ఒక ఐఏఎస్ అవ్వాలనుకున్న వ్యక్తి ఆ లక్ష్యాన్ని సాధించిన తర్వాత ఆ కోరిక నుండి ముక్తుడవుతాడు. కష్టాలు తీరిపోతే కష్టాల ఆలోచన నుండి విముక్తి లభిస్తుంది. అయితే లౌకికమైన కోరికలు తీరినప్పటికీ, కూర తిన్న కొన్ని రోజులకే మళ్ళీ వేరే వంటకం కావాలనిపించినట్లుగా, కొత్త కోరికలు పదే పదే వస్తూనే ఉంటాయి. కానీ సత్యాన్ని, పరమాత్మను కోరుకొని పొందినప్పుడు, పునరావృతమయ్యే రాకపోకలు ఆగిపోయి శాశ్వత ముక్తి లభిస్తుంది. మేల్కొనడం, నిద్రపోవడం అనేవి మన ప్రమేయం లేకుండా సహజంగా వచ్చిపోయే ప్రక్రియలలాగానే, సత్ చిత్ ఆనందమైన ఆత్మ స్వరూపంలో స్థిరపడటం కూడా సహజంగానే జరుగుతుంది.ఆధ్యాత్మిక సాధనలో బీజాక్షరాలు, ఓంకారం వంటి మంత్ర ధ్వనులు కోరుకున్న వస్తువును లేదా స్థితిని సృష్టించగలవు. మనసు తనను తాను తెలుసుకునేంతవరకు ఎరుక దేహంతో, మనసుతో సంబంధం పెట్టుకుంటూనే ఉంటుంది. ఆ తర్వాత అది విశ్వవ్యాప్తమైన సంబంధంగా మారుతుంది. గురువుతో సంబంధం పెట్టుకోవడం అంటే మన సొంత ఆత్మతో సంబంధం పెట్టుకోవడమే. అయితే చాలామంది గురువు దగ్గరికి వెళ్ళినప్పుడు కూడా తమ అహంకారాన్ని, పూర్వ అనుభవాల జ్ఞాపకాలను, స్వార్థ కోరికలను వెంటబెట్టుకుని వెళ్తుంటారు. ఈగో లేదా అహంకారం అంటే ధర్మం లేకపోవడమే. నది మన ఇంటి ముందుకు

రాదు, మనమే నీటి కోసం నది దగ్గరికి వెళ్ళాలి. ఇంట్లోని గదులను మనం అవసరాన్ని బట్టి వాడుకున్నట్లే, గురువు దగ్గరకు మనమే వెళ్ళి జ్ఞానాన్ని పొందాలి. ఎరుక మనసు దాకా వస్తుంది కానీ, తాను తెలుసుకోవాలని మనసును బలవంతం చేయదు; మనసే ఎరుక వైపు ప్రయాణించాలి.సూర్యుడు లోకానికి వెలుగునిస్తు న్నప్పుడు ఆ వెలుగులో మన పనులు మనం చేసుకున్నట్లే, ఆత్మ ప్రకాశంలో మన జీవితం నడవాలి. ఒక సద్గురువు తన దగ్గరికి వచ్చిన వారిని తనంతటి వారిగా మార్చాలని నిరంతరం తపిస్తాడు. గురుశిష్యుల సంబంధంలో గురువు ఎప్పుడూ ఏకపక్షంగా (వన్ వే) అనుగ్రహాన్ని ధారపోస్తూనే ఉంటాడు. గురువు పట్ల, ఆత్మ పట్ల అలక వహిస్తే శాశ్వతంగా సత్యానికి దూరమవుతాం. పాఠశాలలో పిల్లలు మాస్టారి దగ్గరకు వెళ్ళి చదువు నేర్చుకున్నట్లే, సాధకుడు గురువును ఆశ్రయించి జ్ఞానాన్ని పొందడం ప్రాచీన సంప్రదాయం మరియు ధర్మం. సరియైన ధర్మం తెలిసినప్పుడే సరియైన ధ్యానం కుదురుతుంది, దాని ద్వారా కోరికలు తీరి ముక్తి లభిస్తుంది.ధ్యానం అంటే ఆలోచనలు లేని స్థితి. రమణ మహర్షి, సద్గురు శివానంద భగవానులు వంటి మహనీయులు ప్రత్యేకంగా ధ్యానం చేయనవసరం లేని సహజ ఆత్మానుభూతి స్థితిలో ఉంటారు. ఆత్మానుభవం పొందుట అనేది సరైన దృక్పథం (ఆటిట్యూడ్) ఉంటే అత్యంత సులభం, లేకపోతే చాలా కష్టం. ఒక సాధకుడు నిలకడైన భక్తితో, విశ్వాసంతో గురువుతో దృఢంగా ముడిపడి (అటాచై) ఉంటే, గురువు ఆ సాధకుడిని తనకంటే ఉన్నత స్థితికి చేరుస్తాడు. ప్రపంచంలో భార్యాభర్తలు, తల్లిదండ్రులు, చివరికి దేవుడు అనే పదాలు కూడా కేవలం మాటలుగా మిగిలిపోకూడదు; వాటి వెనుక ఉన్న ఆధ్యాత్మిక ధర్మాన్ని గుర్తించాలి. ఆకర్షణ లేకపోతే ఎదుట సాక్షాత్తు హనుమంతుడు వచ్చి నిలిచినా కేవలం దేహ పూజలకే పరిమితమవుతాం కానీ, ఆయనలోని జ్ఞానాన్ని పొందలేం. భౌతిక పదార్థాలతో సంబంధం పెట్టుకున్నట్లుగా పరమాత్మతో సంబంధం పెట్టుకోలేం. మనం ట్రైన్ లో ప్రయాణిస్తున్నప్పుడు బయట ఉన్న చెట్లు, కొండలు కదులుతున్నట్లు అనిపించి నట్లే, నిజానికి ప్రపంచం వచ్చిపోతుంటే ఎరుక వచ్చిపోతున్నట్లు భ్రమపడతాం. కానీ సద్గురువులు రాకపోకలు లేని అనంత సత్యంలో స్థిరపడి ఉంటారు. శ్వాసకు శ్వాసకు మధ్య, అక్షరానికి అక్షరానికి మధ్య, పాటలోని రెండు స్వరాల మధ్య ఉన్న

విరామంలో నాదం, శబ్దం, కాంతి ఎలా దాగి ఉంటాయో, ప్రతి ఆలోచన మధ్యలో పరమాత్మ అంతర్లీనంగా ఉన్నాడు. రామ అనే నామాన్ని జపిస్తున్నప్పుడు బయట వెతకకుండా, ఆ రెండు అక్షరాల ధ్వనుల మధ్య ఉన్న అంతరార్థాన్ని గమనించడమే యోగం. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు ప్రతీ ఒక్కరూ విఘ్నేశ్వరుడిని ప్రార్థించేటప్పుడు, తమ చదువుతో, పుస్తకాలతో, తల్లిదండ్రులతో మరియు సమాజంతో తమ సంబంధాలు ధర్మబద్ధంగా ఉండాలని వేడుకోవాలి. అహంకారాల వల్ల (ఈగోస్) మనుషులకు ఒంటరితనం మాత్రమే మిగులుతుంది, కానీ సాధకుడికి కావలసింది అంతరంగ ఏకాంతం. సరైన అవగాహన ఉంటే అది ఏకాంతమవుతుంది, అపార్థం చేసుకుంటే ఒంటరితనమవుతుంది. పిల్లలకు పెద్దలు ఈ ఆధ్యాత్మిక దృష్టిని అలవరచాలి, పిల్లలు పెద్దల అనుభవాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్ళాలి. ధ్యానం ద్వారా లభించే తృప్తి, పూర్ణమైన శాంతి వల్ల సమాజం నవ సమాజంగా, సస్యశ్యామలంగా వర్ధిల్లుతుంది. జ్ఞానము, ధ్యానము మరియు ధర్మముల అనుసంధానంతో ప్రతి ఒక్కరూ పురుషార్థాలను సాధించి ముక్తి వైపు పయనించడమే మానవ జీవిత పరమార్థం.



శివశ్రీ గెంటేల వెంకటరమణ, వసంతలక్ష్మి గురుదంపతులు గురు కుటుంబంతో కలిసి 2017 జూలైలో చేపట్టిన తమిళనాడు తీర్థయాత్రలో భాగంగా ఆధ్యాత్మిక విశిష్టత కలిగిన శివజ్ఞానపురంలోని మధుర స్మృతి

## వినాయక చవితి ఉత్సవాలు, పూజా విధానం, ధ్వని కాలుష్యం మరియు సంప్రదాయాల విశిష్టతపై శివశ్రీ రమణ గురుదేవులు చేసిన ఉపన్యాస సారాంశం

గణపతి తత్వాన్ని, విఘ్నేశ్వర సంబంధాన్ని సరిగ్గా అర్ధం చేసుకుని, ఈ కాలంలో శ్రీకృష్ణుని బోధలను, ఆంజనేయ స్వామి ఆచరణను గనుక మనం మన జీవితాల్లోకి తెచ్చుకుంటే మన దేశం తిరిగి ప్రపంచానికి ఒక మహోన్నతమైన గురువుగా భాసిల్లుతుంది. పూర్వకాలంలో మన దేశంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. ఎంతమంది సభ్యులు ఉన్నప్పటికీ అందరూ కలిసిమెలిసి జీవించేవారు. కాలక్రమేణా ఆ ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయి, ఆకాశంలో అక్కడక్కడా మిణుకు మిణుకుమనే నక్షత్రాల్లాగా కొన్ని మాత్రమే మిగిలాయి. అయితే మన ఋషులు, జ్ఞానులు, సద్గురువులు అనుభవంతో మనకి సంప్రదాయాన్ని, సంస్కృతిని అందించారు. సంప్రదాయం అంటే ఒక కార్యాన్ని ఏ పద్ధతిలో చేయాలో ఆ క్రమంలోనే చేయడము. ఉదాహరణకు మనం టీ తయారు చేసేటప్పుడు ముందుగా స్టవ్ వెలిగించి, గిన్నె పెట్టి నీళ్లు పోసిన తర్వాతే టీ పొడి వేయాలి. అలా కాకుండా ఫస్ట్ టీ పొడి వేసి తర్వాత నీళ్లు పోస్తే ఆ పొడి మాడిపోతుంది తప్ప కావలసిన డికాక్షన్ రాదు. ఏది ఏ క్రమంలో చేయాలో అలాగే చేయడాన్ని సంప్రదాయం అంటారు. సంస్కృతి అంటే అనుభవజ్ఞులైన పెద్దలు మనస్సును, జీవితాన్ని సంస్కరించడానికి చెప్పిన మార్గం. పూజ లేదా ధ్యానం చేసేటప్పుడు లౌకిక ఫలాల కోసం కాకుండా, భగవంతుని అనుగ్రహం కోసం నిర్దేశించిన పద్ధతిలో చేయాలని సంస్కృతి చెబుతుంది. ఈనాడు ఇంట్లో ఎవరికి వారు నిష్టగా గణపతి పూజ చేసుకోవడం ఒక మంచి సంప్రదాయం. కానీ వీధుల్లో పందిళ్లు వేసి వినాయక ఉత్సవాలు జరపడం వెనుక ఉన్న అసలు ఉద్దేశం సమాజమంతా ఒక్కటిగా కలవడమే. ఉమ్మడి కుటుంబంలో అందరూ ఒకే చోట వండుకుని ఎలా తింటారో, అలాగే ఊరంతా కలిసి ఒకే చోట చేరి, మనమంతా ఒక్కటే, మనందరిలో ఉన్నది ఒకే పరమాత్మ సంబంధం అని భావించి ఉమ్మడిగా అర్చన చేసుకోవడమే అసలైన భారతీయ సంస్కృతి. కానీ నేడు ఒక చిన్న ఊళ్లో లేదా వీధిలో పదుల సంఖ్యలో పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఒక పందిరి వాళ్లు ఇంకో పందిరి దగ్గరికి వెళ్లకపోవడం,

ప్రసాదాలు కూడా ముట్టుకోకపోవడం, కులాలు మరియు వర్గాలుగా విడిపోవడం జరుగుతోంది. ఇది ఎంతమాత్రమూ సంప్రదాయం కాదు. గణపతిని ప్రతిష్ఠించడం మాత్రమే సంప్రదాయం కాదు, ఊరంతా కలిసి ఒక్కటిగా పూజ చేయడం సంప్రదాయం. సంప్రదాయం అంటే అందరినీ ఒకే నీడ కిందకి, ఒకే గొడుగు కిందకి తీసుకురావడం. ఒక ఊరికి ఒక ఆంజనేయ స్వామి గుడి ఉంటే సరిపోతుంది కానీ గడపకో గుడి కట్టడం హితమైన విషయం కాదు. అసలు పూజల పేరుతో మనం కలుస్తున్నామా లేక విడిపోతున్నామా అని ఆలోచించుకోవాలి. ఇంట్లో పూజ చేసేటప్పుడు ప్రశాంతంగా, నిష్టగా తలస్నానం చేసి స్వామికి రకరకాల పత్రులు, పుష్పాలు, పండ్లు సమర్పిస్తాం. గణపతి పూజలో ఎలాంటి భేదం లేకుండా అన్ని రకాల పత్రిని ఉపయోగిస్తాం. 'మా ఊరు' అని చెప్పినప్పుడు 'మా' అంటే అందరిదీ అని అర్థం. అమ్మ అందరిదీ అయినట్లే, ఊరంతా కలిసి ఒక్కటిగా పూజ చేయడమే నిజమైన సంస్కృతి. ఇంట్లో చిన్న మట్టి గణపతిని పెట్టుకుని శుచిగా, శుభ్రంగా కథ విని పూజ చేసుకోవాలి. అలాగే ఊరిలో కూడా అందరూ నిష్టతో, శ్రద్ధతో ఒక చోట చేరి పూజ చేయించి, ఆ కథ ఉద్దేశాన్ని విని అర్థం చేసుకోవాలి. విగ్రహం అంటే మనం ఏ గుణాన్ని గ్రహించాలో దాన్ని గ్రహించి ఆచరణలో పెట్టడం. కానీ నేడు గణపతిని పెట్టడం ఒక అలవాటుగా మారిపోయింది. పూజలో విపరీతమైన ఆర్భాటాలు, డ్యాన్సులు, మద్యం సేవించడం వంటివి పెరిగిపోయాయి. మన ఇంట్లో పూజ చేసుకునేటప్పుడు మైకులు పెట్టి చేసుకోము కదా. ధ్వని కాలుష్యం మనిషిలోని ఒంటరితనాన్ని, సంఘర్షణను, హింసను పెంచుతుంది తప్ప సత్యాన్ని తెలుసుకోనివ్వదు. నిశ్శబ్దమే సత్యం, మౌనమే మన సంప్రదాయం. సద్గురు శ్రీ శివానంద భగవానుల వారు చెప్పినట్లు మన సంగీతం పశుపక్ష్యాదులను కూడా పరవశింపజేసే ఒక గొప్ప శాస్త్రం. కానీ నేడు కేవలం చప్పుడు మాత్రమే సంగీతంగా మారిపోయింది. మనసులో ఇప్పటికే ఉన్న చప్పుడుకు తోడు బయట ఈ ధ్వని కాలుష్యం తోడవడం వల్ల లోపలి నిశ్శబ్దం మనకు తెలియకుండా పోతోంది. మన సంప్రదాయం విగ్రహంతో మొదలై, మంత్ర ధ్వనితో సాధనగా సాగి, ఆఖరికి మౌనంతో ముగియాలి. పందిరి అంటే అందరూ ఒకే చోట చేరే నీడ. ఆ పందిరి కింద స్వామి ఆరాధన చేసినప్పుడు మనలోని అహంకారం, విచ్చలవిడితనం పోవాలి. విఘ్నేశ్వరుడు గణాధిపత్యం పొందినట్లే మనం కూడా మనలోని దుర్గుణాలపై

అధిపత్యం సాధించి గుణాధిపతులం కావాలి. ఒక పందిరి కింద అందరూ కలిసినప్పుడే ఒకరికొకరు పరిచయమై, సంబంధాలు ఏర్పడతాయి. నేడు మతం, ధర్మం పేరుతో మనుషులు విడిపోతున్నారు. పూర్వకాలంలో ధనవంతులు, పేదవారు అనే తారతమ్యం లేకుండా అందరూ ఐశ్వర్యవంతులుగా ఉండేవారు. ఐశ్వర్యవంతుడు అంటే ఈశ్వరుని సుగుణాలు కలిగి, భేదభావం లేనివాడు.నేడు పూజలు ఆర్భాటానికి, పోటీలకు వేదికలుగా మారాయి. 'మీకంటే పెద్ద విగ్రహాన్ని పెడతాము, మీకంటే పెద్ద లడ్డు పెడతాము' అని పోటీ పడటం సంప్రదాయం కాదు. ఇది గత రెండు దశాబ్దాలుగా మన సమాజానికి పట్టిన పీడ. దేవుడి పేరుతో కలవాల్సింది పోయి విడిపోతున్నాం. పందిరి అంటే పెళ్లి పందిరి లాగా అందరూ కలిసి వేడుక చేసుకునే స్థలం. గుడిలో వినేంత శబ్దంతో మంత్రం వినిపిస్తే అది పూజ అవుతుంది. నీకు మాత్రమే వినపడేలా మంత్రం జపిస్తే అది జపం అవుతుంది. ఎవరికీ వినపడకుండా మనసులోనే ధ్యానిస్తే అది ధ్యానం అవుతుంది. కానీ పందిళ్ల దగ్గర పెద్ద శబ్దాలతో అసభ్యకరమైన పాటలు వేసి, అర్ధనగ్న నృత్యాలు చేయడం వల్ల మనుషులలోని వికారాలు హెచ్చుమీరుతాయి. ఇది ధ్వని కాలుష్యమే తప్ప ఆరాధన కాదు. పెద్దలు, నాయకులు యువతకు సరైన సంస్కారాన్ని నేర్పించాలి. ఊరంతా ఒక్కటే అనే భావనను పెంపొందించాలి.పూర్వకాలంలో పెద్దలు పూజ నిర్వహిస్తే అందరూ భక్తితో వెళ్లి ఆ ఉద్దేశ్యాన్ని పంచుకుని వచ్చేవారు. విఘ్నేశ్వరుడు తన తల్లిదండ్రులనే మూలంగా భావించి ప్రదక్షిణ చేసి గణాధిపత్యాన్ని పొందాడే తప్ప ఆర్భాటాలు చేయలేదు. తల్లిదండ్రులు అంటే సమస్తానికి మూలం. అలాగే మనం చేసే ప్రతి పనిలోనూ, వాడే ప్రతి వస్తువులోనూ ఒక మూలం, ఒక ఉద్దేశంఉంటాయి. ఆ సరైన ఉద్దేశంతో అనుబంధం పెట్టుకోవడమే గణపతి తత్త్వం. మనసుకి, ఆలోచనకు, భావానికి ఉన్న ఎరుకే గణపతి. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక మనల్ని మనం విభజించుకుంటూ వచ్చాం. ఒక చెట్టు నాటే ముందు పిచ్చి మొక్కలను పీకేసి, పాదు చేసి ఎరువు వేసినట్లే, మనలోని చెడు భావాలను సంస్కరించుకోవడమే నిజమైన సంస్కృతి. మనం ఆస్తికులమా, నాస్తికులమా అన్నది ముఖ్యం కాదు, మన ఉద్దేశం ఏమిటి అన్నదే ముఖ్యం. ధ్వని కాలుష్యాన్ని విడిచిపెట్టి, అందరం ఒక్కటిగా కలిసి, ఆ గుణపతి అయిన గణపతిని ప్రశాంతంగా, నిశ్శబ్దంగా ఆరాధించి, మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవడమే ఈనాటి ఆవశ్యకమైన మార్గం.

# సాంప్రదాయబద్ధంగా శరన్నవరాత్రి వేడుకలు



భారతీయ సనాతన సాంప్రదాయానికి పెద్దపీట వేసే శ్రీ గురుధాం ధర్మక్షేత్రంలో ఈ ఏడాది కూడా శరన్నవరాత్రి వేడుకలు సంప్రదాయ బద్ధంగా ప్రారంభమయ్యాయి. సద్గురు శ్రీశివానందమూర్తి భగవానుల వారి సన్నిధానంలో ఏర్పాటైన దుర్గమ్మ పందిరిలో ఉదయం సాయంత్రం వేళల్లో జరిగే కలశ పూజల్లో గురు కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్నారు. శివశ్రీ గెంటేల వెంకటరమణ వసంతలక్ష్మి గురు దంపతుల ఆధ్వర్యంలో జరిగే ఈ ఉత్సవాల్లో అనునిత్యం మన గౌరవ సంపాదకులు శ్రీ గెంటేల ఆనంద శంకర్, హర్షితా దంపతులు సహా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు హాజరవుతున్నారు. వేదోక్త పూజలు, విశేష దినాల్లో హోమాలు, అనునిత్యం భక్తులకు తీర్థప్రసాదాలు పవిత్ర వాతావరణంలో జరుగుతున్నాయి.



# Because of Them We Are Here : Thoughts for Mahalaya Paksha

*- Sri Gentela Ananand Shankar*

## A Fortnight to Say Thank You

Think about the last time you sat down for a good meal. You were in a safe home. Your family was around you. There was no fear in your heart. Now ask yourself one simple question. How did I come to have all this?

For fifteen days every year, our tradition asks us this same question. These days are called Pitru Paksha, or Mahalaya Paksha, the fortnight of our ancestors. This year, Mahalaya Amavasya fell on October 10, and the fortnight has now come to an end.

Pitru Paksha is a special and auspicious time. It is a time of gratitude. We are here today, and we are the way we are, because of those who came before us. They did punya. They did good karma and good karya. Without all that good, we would not be living this life. We did not make this life from nothing. It was handed to us.

The Upanishads knew this well. In the Taittiriya Upanishad, the teacher finishes teaching the Veda and gives his student advice for life. One of his lines is: do not neglect your duty to the gods and to your ancestors. In the same lines, he asks the student to treat his mother and father as gods.

## The Cycle That Needs Pedaling

Nannagaru always says that gratitude, kritajnata, is very important for a person. But he also tells us something hard. It is very easy to lose gratitude. It is very hard to hold on to it forever.

We can see this in ourselves. When life is going well, we slowly forget to say thank you.

There is a story about Kanchi Paramacharya that shows this. Once, a devotee came to see him. The man was happy and comfortable. He said, "I am fine. I have enough to eat. I have a home. My children are well. Everything in my life is fine. So why should I do punya? Why should I do good deeds? For what?

Many of us carry the same question quietly in our hearts.

Kanchi Paramacharya answered with a picture. Think of your life as a bicycle, he said. You are riding it today because your ancestors pedaled for you. They pedaled so much that your bicycle is still moving forward. But a bicycle that is not pedaled slowly loses its energy and stops. Right now, you are riding on the last of that energy. Unless you pedal, unless you do punya, your children will not have the same good fortune that you have.

Stop and think about this for a moment. We did not start this bicycle. We did not pedal it up the hill. We are only rolling on the effort of our parents, our grandparents and the ones before them. And if we do not pedal, those who come after us will get a bicycle with nothing left in it.

That is why Pitru Paksha matters. It is not only a time to remember. It is a time to wake up and see who has been pedaling for us.

## Gratitude for Everyone

Nannagaru also says that gratitude always comes back to attitude. How can we feel grateful if our attitude is wrong? Gratitude is not a word we say once a year. It is a way of looking at life.

And whom should we thank? Only the people we know? Only those we have met in this life? Only our own family? No. Mahalaya Paksha is all about this. It teaches us to be grateful to everyone, because everyone before us helped to make us what we are.

The Vedas say this too. The Rig Veda has a prayer for the ancestors who are here and those who are not here, those we know and those we do not know. The Taittiriya Samhita speaks of three debts we are born with: to the rishis, to the gods, and to the ancestors.

So we owe thanks to those who fought for our freedom. We owe thanks to those who held on to dharma, so that we can follow it freely today. We owe thanks to the rishis, who gave us the purpose of this life. Most of them we will never meet, and most of their names we will never know. Still, we are here because of them.

Mahalaya Paksha has come and gone. But it was never meant to be only for these fifteen days. It is a time to remember, so that we can carry the same gratitude with us for the rest of the year.

Someone pedaled for us. The question to take with us now is a simple one: who are we pedaling for?

# వారి వల్లే మనం ఇక్కడ ఉన్నాం : మహాలయ పక్ష ఆలోచనలు

- శ్రీ గెంటేల ఆనంద్ శంకర్

## కృతజ్ఞత చెప్పే పక్షం రోజులు

మీరు చివరిసారి కడుపునిండా భోజనం చేసిన సందర్భాన్ని గుర్తు తెచ్చుకోండి. మీరు సురక్షితమైన ఇంట్లో ఉన్నారు. మీ కుటుంబం మీ చుట్టూ ఉంది. మీ మనసులో ఏ భయమూ లేదు. ఇప్పుడు మిమ్మల్ని మీరు ఒక్క ప్రశ్న అడగండి. ఇదంతా నాకు ఎలా దక్కింది?

ప్రతి సంవత్సరం పదిహేను రోజుల పాటు మన సంప్రదాయం మనల్ని ఇదే ప్రశ్న అడుగుతుంది. ఈ రోజులను పితృ పక్షం లేదా మహాలయ పక్షం అంటారు. అంటే మన పూర్వీకులను తలచుకునే పక్షం రోజులు. ఈ సంవత్సరం మహాలయ అమావాస్య అక్టోబర్ 10న వచ్చింది. ఇప్పుడు ఈ పక్షం ముగిసింది.

పితృ పక్షం ప్రత్యేకమైన, శుభప్రదమైన సమయం. ఇది కృతజ్ఞత చెప్పే సమయం. మనం ఈ రోజు ఇక్కడ ఉన్నాం, ఇలా ఉన్నాం అంటే, దానికి కారణం మనకన్నా ముందు వచ్చినవారే. వారు పుణ్యం చేశారు. మంచి కర్మలు, మంచి కార్యాలుచేశారు. ఆ మంచి అంతా లేకపోతే, మనకు ఈ జీవితమే ఉండేది కాదు. ఈ జీవితాన్ని మనం ఏమీ లేని చోటి నుండి సృష్టించుకోలేదు. ఇది మన చేతికి అందించారు.

ఉపనిషత్తులకు ఇది బాగా తెలుసు. తైత్తిరీయ ఉపనిషత్తులో గురువు వేదం బోధించడం పూర్తయ్యాక, శిష్యునికి జీవితం కోసం ఉపదేశం ఇస్తారు. వారి మాటల్లో ఒకటి: దేవతల పట్ల, పితరుల పట్ల నీ కర్తవ్యాన్ని విస్మరించకు. అవే మాటల్లో, తల్లిని, తండ్రిని దేవుళ్లుగా చూడమని కూడా చెప్పారు.

## తొక్కాల్సిన సైకిల్

నాన్నగారు ఎప్పుడూ చెబుతూ ఉంటారు, కృతజ్ఞత మనిషికి చాలా ముఖ్యమని.

కానీ వారు ఒక కఠినమైన విషయం కూడా చెబుతారు. కృతజ్ఞతను కోల్పోవడం చాలా సులభం. దాన్ని ఎప్పటికీ నిలబెట్టుకోవడం చాలా కష్టం.

ఇది మనలోనే చూడవచ్చు. జీవితం బాగా నడుస్తున్నప్పుడు, మనం మెల్లమెల్లగా కృతజ్ఞత చెప్పడం మర్చిపోతాం.

దీన్ని చూపించే కథ శ్రీ కంచి పరమాచార్యుల వారి గురించి ఉంది. ఒకసారి ఒక భక్తుడు వారిని చూడటానికి వచ్చారు. ఆ భక్తుడు సంతోషంగా, సౌకర్యంగా ఉన్నారు. "నేను బాగున్నాను. నాకు తినడానికి సరిపడా ఉంది. నాకు ఇల్లు ఉంది. నా పిల్లలు బాగున్నారు. నా జీవితంలో అంతా బాగుంది. అలాంటప్పుడు నేను పుణ్యం ఎందుకు చేయాలి? మంచి పనులు ఎందుకు చేయాలి? ఎందుకోసం?" అన్నారు.

మనలో చాలామంది మనసులో ఇదే ప్రశ్న నిశ్శబ్దంగా ఉంటుంది.

శ్రీ కంచి పరమాచార్యుల వారు ఒక చిత్రంతో సమాధానం చెప్పారు. మీ జీవితాన్ని ఒక సైకిల్‌లా అనుకోండి అని చెప్పారు వారు. ఈ రోజు మీరు ఆ సైకిల్ మీద వెళ్తున్నారు, ఎందుకంటే మీ పూర్వీకులు మీ కోసం తొక్కారు. వారు ఎంతగా తొక్కారంటే, మీ సైకిల్ ఇంకా ముందుకు సాగుతూనే ఉంది. కానీ తొక్కని సైకిల్ మెల్లగా శక్తి కోల్పోయి ఆగిపోతుంది. ఇప్పుడు మీరు ఆ శక్తిలో చివరి భాగం మీద వెళ్తున్నారు. మీరు తొక్కకపోతే, అంటే మీరు పుణ్యం చేయకపోతే, మీకు ఉన్న అదృష్టం మీ పిల్లలకు ఉండదు.

ఒక్క క్షణం ఆగి ఆలోచించండి. ఈ సైకిల్‌ను మనం మొదలుపెట్టలేదు. కొండ మీదికి దీన్ని మనం తొక్కుకుంటూ తీసుకెళ్లలేదు. మన తల్లిదండ్రులు, తాతలు, వారికన్నా ముందున్నవారు చేసిన కృషి మీదే మనం ముందుకు సాగుతున్నాం. మనం తొక్కకపోతే, మన తర్వాత వచ్చేవారికి ఏమీ మిగలని సైకిల్ అందుతుంది.

అందుకే పితృ పక్షం ముఖ్యమైనది. ఇది గుర్తు చేసుకునే సమయం మాత్రమే కాదు. మన కోసం ఎవరు తొక్కుతూ వచ్చారో కళ్లు తెరిచి చూసే సమయంకూడా.

## అందరి పట్ల కృతజ్ఞత

కృతజ్ఞత ఎప్పుడూ దృక్పథం దగ్గరికే వస్తుందని కూడా నాన్నగారు చెబుతారు. మన దృక్పథం సరిగా లేకపోతే, మనం కృతజ్ఞతగా ఎలా ఉండగలం? కృతజ్ఞత అనేది సంవత్సరానికి ఒకసారి చెప్పే మాట కాదు. ఇది జీవితాన్ని చూసే విధానం.

మరి ఎవరికి కృతజ్ఞత చెప్పాలి? మనకు తెలిసినవారికేనా? ఈ జీవితంలో మనం కలిసినవారికేనా? మన కుటుంబానికేనా? కాదు. మహాలయ పక్షం అంతా దీని గురించే. అందరి పట్ల కృతజ్ఞతగా ఉండమని అది మనకు నేర్పుతుంది, ఎందుకంటే మనకన్నా ముందున్న ప్రతి ఒక్కరూ మనల్ని ఇలా తీర్చిదిద్దడంలో సహాయం చేశారు.

వేదాలు కూడా ఇదే చెబుతాయి. ఋగ్వేదంలో, ఇక్కడ ఉన్న పితరుల కోసం, ఇక్కడ లేని పితరుల కోసం, మనకు తెలిసినవారి కోసం, మనకు తెలియనివారి కోసం ప్రార్థన ఉంది. తైత్తిరీయ సంహిత మనం పుట్టుకతోనే తెచ్చుకునే మూడు ఋణాల గురించి చెబుతుంది: ఋషులకు, దేవతలకు, పితరులకు.

కాబట్టి మన స్వాతంత్ర్యం కోసం పోరాడినవారికి మనం కృతజ్ఞతలు చెప్పాలి. ధర్మాన్ని వదలకుండా పట్టుకున్నవారికి కృతజ్ఞతలు చెప్పాలి, వారి వల్లే ఈ రోజు మనం దాన్ని స్వేచ్ఛగా అనుసరించగలుగుతున్నాం. ఈ జీవితపు ఉద్దేశాన్ని మనకు ఇచ్చిన ఋషులకు కృతజ్ఞతలు చెప్పాలి. వారిలో చాలామందిని మనం ఎప్పటికీ కలవము, వారి పేర్లు కూడా మనకు ఎప్పటికీ తెలియవు. అయినా, మనం ఇక్కడ ఉన్నది వారి వల్లే.

మహాలయ పక్షం వచ్చింది, వెళ్లింది. కానీ ఇది ఈ పదిహేను రోజులకే పరిమితం కావాల్సిన విషయం కాదు. ఇది గుర్తు చేసుకునే సమయం, మిగిలిన సంవత్సరమంతా అదే కృతజ్ఞతను మనతో తీసుకెళ్లడానికి.

మన కోసం ఎవరో తొక్కారు. ఇప్పుడు మనం తీసుకెళ్లాల్సిన ప్రశ్న చాలా సులభమైనది: మనం ఎవరి కోసం తొక్కుతున్నాం?




**శి**వశ్రీ రమణ గురువుగారు అందించిన జ్ఞానబోధ, ధ్యాన సాధన మరియు ఆధ్యాత్మిక పురోగతికి సంబంధించిన సమగ్రమైన అంతర రహస్యాలని ఎంతో లోతుగా విశదీకరిస్తుంది. భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన విధంగా సత్సంగం, సజ్జన సాంగత్యం మరియు మంచి మాటలను వినడం ద్వారా మనిషి అంతరంగంలో శ్రద్ధ, భక్తి అనే దైవిక గుణాలు అంకురిస్తాయి. శ్రద్ధకు పరమాత్మను స్వీకరించే మరియు సత్యాన్ని చేరుకునే శక్తి ఉండగా, సంపూర్ణ భక్తి అనేది ఎలాంటి షరతులు లేని నిష్కామ ప్రేమగా భాసిస్తూ సాధకుడికి సాక్షాత్తు పరమాత్మ స్పర్శను ప్రసాదిస్తుంది. లౌకిక ప్రపంచంలో మంచి నాణ్యమైన కంటిచూపు మనకు భౌతిక దృశ్యాలను, స్పష్టమైన వినికిడి శక్తి శబ్ద ప్రపంచాన్ని ఎలాగైతే ప్రత్యక్షంగా అనుభూతి చెందేలా చేస్తాయో, అలాగే నిర్మలమైన భక్తి, శ్రద్ధలు సాధకుడికి భగవదనుభూతిని సుగమం చేస్తాయి. మనస్సనే బల్బు ప్రకాశించాలన్నా లేదా ఒక స్క్రూడ్రైవర్ ద్వారా విద్యుత్ ప్రవాహాన్ని గుర్తించాలన్నా అనుకూలమైన సాధన అవసరమైనట్లే, పరమాత్మ చైతన్యాన్ని గ్రహించడానికి భక్తితో కూడిన మనస్సే ప్రాథమిక ఆధారంగా నిలుస్తుంది. రబ్బరు లేదా చెక్క ముక్క గుండా విద్యుత్ ప్రవహించలేనప్పటికీ, ఇనుప వస్తువు విద్యుత్తును వెంటనే గ్రహించినట్లుగానే, కేవలం ఏకాగ్రతతో కూడిన శ్రద్ధ, భక్తులకు మాత్రమే పరమాత్మ చైతన్యాన్ని ఆకర్షించే గుణం ఉంటుంది. సాంకేతిక పరికరాలలో లేదా సెల్ ఫోన్లలో అనేక విషయాలు సాంగత్యం ద్వారానే చేరినట్లుగా, మనిషి మనస్సులోని ఆకర్షణలు, వికారాలు లేదా సద్గుణాలు అన్నీ కూడా అతడు జరిపే సాంగత్యం ద్వారానే రూపుదిద్దుకుంటాయి. అందువల్లనే, ఆహార నియమాలు, సాధు సాంగత్యం మరియు శ్రవణం ద్వారా మనస్సుకు మొదట సత్త్వగుణాన్ని ప్రసాదించాలి. శిల్పి ఒక రాయిని శ్రమించి గణపతిగానో లేదా హనుమంతునిగానో తీర్చిదిద్ది నప్పుడు ఆ విగ్రహంలో దైవత్వం నిండిపోయే సామర్థ్యం సిద్ధించినట్లే, సాధకుడు సత్త్వగుణ సాధన ద్వారా తన

మనస్సును ముందే సిద్ధం చేసుకుంటే, గురు అనుగ్రహంతో ఆ మనస్సు అంతరంలో పరమాత్మ నివాసానికి యోగ్యమైన దివ్య క్షేత్రంగా మారుతుంది.

ఆధ్యాత్మిక అన్వేషణలో భగవంతుడిని లేదా ఆత్మను తెలుసుకోవడానికి అనువైన మూల బిందువు "నేను ఉన్నాను" అనే చైతన్య స్ఫురణ మాత్రమే. ప్రతి ఒక్కరూ ఉదయాన్నే నిద్రలేవగానే మొదట అనుభూతి చెందే ఈ "నేను ఉన్నాను" అనే కేవల అస్తిత్వ భావన అత్యంత సహజమైనది మరియు సృష్టికి మూలమైనది. ఇది ఏ ఒక్క ప్రత్యేక విధానానికో లేదా గ్రంథ పరిజ్ఞానానికో పరిమితమైన గుడ్డి నమ్మకం కాదు, అది జీవుడి సహజ స్వరూపం. అయితే ఈ శుద్ధ చైతన్యంతో శరీరాభిమానం లేదా అహంకారం కలిసినప్పుడు జీవుడి సంసార ప్రయాణం మరియు కర్మల చక్రం ప్రారంభమవుతుంది. దేహంతో మమేకమైన భావన అహంకారాన్ని పెంచుతుంటే, కేవల ఉనికిగా ఉండే "నేను ఉన్నాను" అనే ఎరుక ఆత్మ యొక్క నిజ స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ అహంకార ఉద్భవంతోనే జ్ఞాన శక్తి (తెలుసుకునే శక్తి), ఇచ్ఛా శక్తి (కోరుకునే శక్తి) మరియు క్రియా శక్తి (పనిచేసే శక్తి) అనే మూడు శక్తులు ప్రవేశించి, కర్త మరియు కర్మల భావనను దృఢపరుస్తాయి. జ్ఞానులు పదేపదే ఉపదేశించే "నేను ఉన్నాను" అనే మూల చైతన్యమే జగత్తు యొక్క మూల మాయగా వ్యాఖ్యానించబడింది. ఈ అశాశ్వతమైన దేహ నామ రూపాలు లేదా పరిమిత భావనలతో మనస్సు ముడిపడి ఉన్నంత కాలం అది చంచలంగా, అశాంతంగా మారుతుంది. అలకలు, ఆందోళనలతో కదిలిపోయే మనస్సు స్థిరత్వాన్ని కోల్పోతుంది. కానీ, అదే మనస్సు నామరూపాలు లేని నిరాకార, నిష్కళంక పరమాత్మ చైతన్యంతో మమేకమైనప్పుడు అచలమైన, నిశ్చలమైన శాంతిని పొందు తుంది. ఎందుకంటే, ఆత్మ యొక్క మూల స్వభావం అచలమైన నిశ్చలత్వమే కాగా, రూప నామ సమేతమైన విషయాల స్వభావం అశాంతితో కూడుకుని ఉంటుంది.

ధ్యాన సాధనలో నామజపం లేదా మంత్రోచ్చారణ చేస్తూ అంతరంగంలో వినిపించే దివ్య అనునాదాన్ని (ఓంకారాన్ని) గమనించడం అత్యంత ప్రధానమైన అంతర ప్రక్రియ. సాధకుడు బాహ్యంగా ఏ నామాన్ని జపించినప్పటికీ, అంతరంలో వినిపించే ఆ ఆదిమ చైతన్య శబ్దం, ఓంకార నాదం, అంతర్గత తేజస్సు లేదా "నేను ఉన్నాను" అనే స్ఫృహను మాత్రమే పట్టుకోవాలి. దూరం నుండి బట్టలు ఉతుకుతున్న శబ్దాన్ని వినగానే ఒక వ్యక్తి అక్కడ బట్టలు ఉతుకుతున్నాడని ఊహించ గలిగినట్లే, అంతరంగంలో వినిపించే అనంత నాదం ద్వారా సాధకుడు తన నిజ స్వరూపమైన పరమాత్మ ఉనికిని సులభంగా పట్టుకోగలడు. నామజపం క్రమంగా సునిశితమై శబ్ద పరిధిని దాటినప్పుడు అంతరంలో స్వయం ప్రకాశవంతమైన దివ్య కాంతి సాక్షాత్కరిస్తుంది. సాధకుడు చేసే జప నామాలు లేదా ఉపాసించే రూపాలు ఏవైనప్పటికీ, నాదంతో అనుసంధాన మైనప్పుడు ఆ జపమంతా పరమ పవిత్రమైన

ఓంకార నాదంలోకి విలీనమవుతుంది. సాధకుడు రూపాన్ని ఆరాధిస్తే సగుణ దర్శనం, రూప రహితమైన శుద్ధ చైతన్యాన్ని కోరుకుంటే నిర్గుణ సాధన ద్వారా నిరాకార పరమాత్మ ప్రాప్తి కలుగుతాయి. ప్రతిరోజూ కనీసం 40 నిమిషాల పాటు ఏకాగ్రతతో కూర్చుని సాధన చేయాలి. నిలకడగా కూర్చున్న తొలి 30 నిమిషాల్లో మనస్సు యొక్క వృత్తులు, అశాంతితో కూడిన పరిభ్రమణం నెమ్మదిగా తగ్గిపోతాయి. మనస్సులోని వికల్పాలు, భ్రమలు తొలగిపోగానే ఆత్మను గ్రహించే పరమ చైతన్య శక్తి సాధకుడిలో జాగృతమవుతుంది. ఈ అంతర్గత పరిణామాన్నే నిజమైన 'అంతర ఇంజనీరింగ్' అంటారు. "మన ఏవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయోః" అనే ఉపనిషత్ వాక్యం ప్రకారం, మనిషి బంధనానికి మరియు మోక్షానికి మనస్సే ఏకైక మూల కారణం. అందువల్ల బాహ్యంగా బోధించే గురువు పట్ల శరణాగతి కలిగి ఉంటూనే, సాధకుడు తన అంతరంగ మనస్సునే నిజమైన గురువుగా మలచుకోవాలి.

ప్రారబ్ధ కర్మ అనేది కేవలం భౌతికమైన బాధలు లేదా దోమలు కుట్టినప్పుడు కలిగే తాత్కాలిక నొప్పులు మాత్రమే కాదు; అది జీవిలోని చైతన్య ప్రవాహం. ఈ చైతన్య ప్రవాహాన్నే త్రిశక్తులు, జీవం మరియు జీవాత్మ అని వ్యవహరిస్తారు. సాధకుడు తన సాధన ద్వారా ఈ చైతన్య ప్రవాహాన్ని ప్రశాంతంగా, స్థిరంగా ఉంచగలిగితే, అది సహజంగానే తన మూల స్థానమైన పరమాత్మను చేరుకుంటుంది. దైవ అనుగ్రహం ప్రపంచంలోని ప్రాణులన్నింటిపై ఎల్లప్పుడూ సమానంగా ప్రసరిస్తూనే ఉంటుంది; అందులో ఎక్కువ, తక్కువ అనే భేదాలు ఏమాత్రం ఉండవు. సాధన ప్రారంభంలో ఎలాంటి ఫలాపేక్ష లేదా విపరీతమైన అంచనాలు లేకుండా ప్రశాంతంగా ధ్యానంలో కూర్చోవాలి. నిష్కామంగా చేసే సాధనలో లభించే శాంతే పరమాత్మను చేరుకోవడానికి అవసరమైన ప్రధాన ముడిసరుకు. జేబులో ఉంచుకున్న ధనాన్ని ఊరికే తడివి చూసుకోకుండా నిశ్చింతగా ఉన్నట్లే, సాధన సమయంలో మనస్సును ప్రాపంచిక విషయాలపైకి పోనివ్వకుండా, శ్రద్ధతో చైతన్యంపైనే నిలపాలి. ధ్యానించేటప్పుడు నామం లేదా రూపం ఎక్కడున్నాయి, శరీరంలో ఆత్మ ఏ స్థానంలో ఉంది అనే సందేహాలతో కాలం వృథా చేయకూడదు. "నేను ఉన్నాను" అనే సహజ అవగాహనపైనే తెలుసుకునే శక్తిని నిలిపినప్పుడు, అహంకారం క్రమంగా క్షీణించి నశిస్తుంది. అహంకారం విలీనమైన స్థితిలో తెలుసుకునే ప్రక్రియే సమాప్తమవుతుంది కాబట్టి, ఇక అక్కడ దుఃఖానికి గానీ, అజ్ఞానానికి గానీ ఎలాంటి తావు ఉండదు. అవగాహన మరియు ఆత్మ విచారణల ద్వారా మనస్సు తన పరిమితులను దాటి శుద్ధ చైతన్యంలో ఐక్యమవుతుంది. ఈ విధంగా శ్రద్ధా భక్తులతో, సద్గురు శివానంద గురుదేవుల మరియు శ్రీ ఆంజనేయ స్వామి దివ్య అనుగ్రహంతో అంతరంగ నాదాన్ని ఆశ్రయించి సాధన చేయడం ద్వారా జీవుడు సమస్త భ్రమల నుండి విముక్తుడై పరమాత్మ తత్వాన్ని పొందుతాడు.

## తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో తెలంగాణ సాంప్రదాయం



తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయ ఉత్సవంగా సాగే బతుకమ్మ పండుగను రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లోని జగ్గయ్యపేట ప్రాంతంవారు అత్యంత ఉత్సాహంగా జరుపుకుంటారు. దీనికి ప్రతీకగా శ్రీ గురుధామ్ ధర్మక్షేత్రంలో ప్రతి ఏటా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఒకరోజు సామూహిక బతుకమ్మ పండుగను అత్యంత సంప్రదాయ పద్ధతిలో నిర్వహిస్తారు. శివశ్రీ రమణ గురుదేవుల సతీమణి శ్రీమతి వసంత లక్ష్మి అమ్మగారు, శ్రీ ఆనంద్ శంకర్ గారి సతీమణి శ్రీమతి హర్షితమ్మ గారి ఆధ్వర్యంలో మహిళలు సామూహికంగా బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సంప్రదాయ పాటలతో బతుకమ్మ ఆటలతో తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.

